TIMES OF VARTHA (06-01-24)f_times of varha main (13-2).qxd 1/6/2024 5:49 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శనివారం, 06 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 183 | పేజీలు 10 | వెల : 6/-




**యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ**

**సహకరించాలని యూపీఎస్సీ చైర్మెన్‌ను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్**

**రక్షణ భూముల బదలాయింపు, నిధులు విడుదలపై రక్షణ, ఆర్థిక శాఖ మంత్రులతో సమావేశం**

**సీఎం రేవంత్‌రెడ్డి వరుస భేటీలు**

# పారదర్శకతకే పెద్దపీట

**న్యూఢిల్లీ :** శుక్రవారం నాడిక్కడ యూపీఎస్సీ కార్యాలయంలో కమిషన్ చైర్మెన్ మనోజ్ సోని, కార్యదర్శి శశిరంజన్ కుమార్‌లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ ప్రక్షాళన, యూపీఎస్సీ పని తీరుపై సుమారు గంటన్నర పాటు వారు చర్చించారు. యూపీఎస్సీ పారదర్శకత పాటిస్తున్నదని, అవినీతి మరక అంటలేదని, ఇంత సుదీర్ఘకాలంగా అంత సమర్థంగా యూపీఎస్సీ పనిచేస్తున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. తెలంగాణలో నియామక ప్రక్రియలో నూతన విధానాలు, పద్ధతులు పాటించాలను కుంటున్నట్టుతెలిపారు. తాము 2024 డిసెంబర్ నాటికి రెండు లక్షల ఉద్యోగ నియామకాలు చేపట్టాలని భావిస్తున్నామనీ, ఇందుకు టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయాలనుకుంటున్నామని చైర్మెన్ దృష్టికి ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి తీసుకెళ్లారు. ప్రభుత్వం టీఎస్పీఎస్సీ చైర్మెన్, సభ్యుల నియామకాన్ని రాజకీయం చేసి, దానినో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చిందన్నారు. ఫలితంగా పేపర్ లీక్‌లు, నోటిఫికేషన్ల జారీ, పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి ఓ ప్రహసనంగా మారిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని, కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం, అసమర్థతతో నియామకాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చోటు చేసుకుందన్నారు. ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా చైర్మెన్, సభ్యుల నియామకం చేపడతామని ముఖ్యమంత్రి తెలిపారు. టీఎస్పీఎస్సీలో అవక తవల కు తావులేకుండా సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమిస్తామని వివరించారు. దీనికి స్పందించిన యూపీఎస్సీ చైర్మెన్ నియామకాల ప్రక్రియపై దృష్టి సారించడం అభిన ందనీయమన్నారు. యూపీఎస్సీ చైర్మెన్, సభ్యుల నియామకంలో రాజకీయ ప్రమేయం ఉండదని, సమర్థత ఆధారంగా ఎంపిక ఉంటుందని తెలిపారు. టీఎస్పీఎస్సీ చైర్మెన్‌తో పా టు సభ్యులకు శిక్షణ ఇస్తామనీ, సచివాలయ సిబ్బందికి అవగాహనా తరగతులు నిర్వ హి స్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ఓఎస్డీ అజిత్ రెడ్డి, టీఎస్పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ పాల్గొన్నారు.

### ఢిల్లీలో సీఎం బిజీబిజీ

గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి న్యూఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు బిజీబిజీగా గడిపారు. తొలి రోజు రాష్ట్ర పునర్విభజన చట్టం సమస్యలపై చర్చించేందుకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పన కోసం జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను, హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం కేంద్ర గృహ నిర్మాణ పట్టణాభివృద్ధి శాఖల మంత్రి హర్దీప్‌సింగ్ పురీతో భేటీ అయ్యారు. రెండో రోజు శుక్రవారం యూపీఎస్సీ చైర్మెన్, కార్యదర్శితో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఆ తర్వాత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్‌తో సమావేశంమయ్యారు. అనంతరం శుక్రవారం రాత్రి ఆయన న్యూఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు.

### నిధులు విడుదల చేయండి

తెలంగాణకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కింద 2019-20, 2021-22 నుంచి 2023-24 వరకు సంవత్సరానికి రూ.450 కోట్ల చొప్పున ఇవ్వాల్సిన రూ.1,800 కోట్లను విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజప్తి చేశారు. 15వ ఆర్థిక సంఘం నుంచి తెలంగాణకు రావల్సిన రూ.2,233.54 కోట్లు త్వరగా విడుదల చేయాలని కోరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

### రక్షణ శాఖ భూములు బదలాయించండి

హైదరాబాద్ నగరంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం సాయంత్రం కలిశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామనీ, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి

మిగతా 10లో..




# సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు

**వాటిలోనూ మహిళలకు ఫ్రీ**

**626 సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్**

**అదనపు చార్జీల్లేవ్ : టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్**

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

సంక్రాంతి పండుగ సందర్భంగా 4,484 ప్రత్యేక బస్సుల్ని నడపాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) నిర్ణయించింది. వీటిలో 626 సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. ఈనెల 7 నుంచి 15వ తేది వరకు ప్రత్యేక బస్సులు ప్రయాణీకులకు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రత్యేక బస్సుల్లో కూడా 'మహాలక్ష్మి' పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుంది. టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ శుక్రవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఈ ఏర్పాట్లపై సంస్థ ఉన్నతాధికారులు, రీజినల్ మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా లక్ష్మి స్కీం అమలు నేపథ్యంలో ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా సంక్రాంతికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎమ్‌జీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతామని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ప్రయాణీకుల సౌకర్యార్థం, షామియానా లు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద ఇద్దరు డీవీఎం ర్యాంక్ అధికారులను ఇంచార్జిలుగా నియ మించామనీ, రద్దీకి అనుగుణంగా వారు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచుతారని వివరించా రు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు, షెడ్యూల్ సర్వీసులు యథావిధిగా నడుస్తాయని స్పష్టం చేశారు. సంక్రాంతికి పండుగకు ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి చార్జీల పెంపు ఉండదని తెలిపారు. సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం అమల్లో ఉంటుందన్నారు. మహిళలు విధిగా జీరో టికెట్లు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో టీఎస్ఆర్టీసీ సీఓఓ డాక్టర్ రవీందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కష్ణకాంత్, వెంకటేశ్వర్లు, సీటీఎం(ఆపరేషన్స్) జీవన్‌ప్రసాద్, సీఎంఈ రఘునాథ్‌రావు, సీపీఎం ఉషాదేవి, సీటీఎం (కమర్షియల్) సుదర్శన్, సీఈఐటీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అతివేగానికి ఆరుగురు బలి




**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని హైదరాబాద్, బెంగుళూరు జాతీయ రహదారి చౌరస్తాలో శుక్రవారం సా యంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆ రుగురు దుర్మరణం చెందారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక బాలిక ఉండడంతో తీవ్ర విషాదం అలుముకుంది. మృతులందరిది మోతీఘనపూర్‌వాసులుగా గుర్తించారు. స్థాని కులు, పోలీసులు వివరాల ప్రకారం.. బాలానగర్‌లో శుక్రవారం సంత జరుగుతుండటంతో కూరగాయలు తీసుకెళ్లడానికి భారీగా జనం ఇక్కడకు వచ్చారు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి జడ్చర్ల వైపు కూరగాయల లోడుతో వెళ్తున్న డిసిఎం వాహనం వేగంగా వస్తూ రోడ్డు దాటుతున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న వారిలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందా రు. మరి కొందరికి తీవ్ర గాయాలు కాగా, వీరిలో ఒక ద్విచ క్ర

మిగతా 10లో..

# తెలంగాణ కొత్త హైకోర్టుకు 100 ఎకరాలు




# మన పార్టీ వాళ్లే ఓడించారు!

- మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మధ్య వాగ్వాదం
- చేవెళ్ల పార్లమెంటు సన్నాహక సమావేశంలో రచ్చకెక్కిన బీఆర్ఎస్ విభేదాలు
- సర్దిచెప్పిన హరీశ్‌రావు...



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం వేదికగా పార్టీలోని అంతర్గత విభేదాలు బహిర్గతమవుతున్నాయి. శుక్రవారం జరిగిన చేవెళ్ల సమావేశంలో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం

మిగతా 10లో..

# అయోధ్య ఉద్యమంలో ముందుకు నడిపించిన వ్యక్తి సూర్యనారాయణ



**విహెచ్పి రాష్ట్ర సంఘటన మంత్రి యాదిరెడ్డి**

టైమ్స్ అఫ్ వార్త నిజామాబాద్ సిటీ

విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల నుంచి అయోధ్య ఉద్యమంలో కార్యకర్తలను ముందుకు నడిపించిన వ్యక్తి ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అని విహెచ్పి రాష్ట్ర సంఘటన మంత్రి ముడుపు యాదిరెడ్డి అన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సంఘటన మంత్రి ముడుపు యాది రెడ్డి, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర రాష్ట్ర కన్వీనర్ ఘనపురం రాజేశ్వర్ రెడ్డి, కో కన్వీనర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా వారి నివాసంలో అందచేశారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ విహెచ్పి కార్యకర్త నుంచి అయోధ్య ఉద్యమంలో మా కార్యకర్తలను ముందుకు నడిపించిన వ్యక్తి సూర్యనారాయణ అన్నారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యే గా ఏదగడం సంతోంషంగా ఉందన్నారు. వారికీ అక్షింతలు అందచేయడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతా విహెచ్పి లో నా జీవితం ప్రారంభం అయిందనీ, ఎంతో మంది త్యాగాల ఫలితమే నేటి అయోధ్య రామ మందిర నిర్మణం పూర్తి అవుతుంది అన్నారు. అయోధ్య రాముల వారికీ సేవకుడిగా నన్ను రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించడం సంతోషణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, దినేష్ ఠాకూర్, ధాత్రిక రమేష్, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్





టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చాలని కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు. శుక్రవారం సదాశివనగర్ మండలం తిర్మన్ పల్లి, గాంధారి మండలం గుర్జాల్ తండా లో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశ్యంతో గత డిసెంబర్ 28 నుండి జనవరి నెల 6 వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టి, అర్హులైన కుటుంబాల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నదని అన్నారు. దరఖాస్తు ఫారాలను పూర్తి ఉచితంగా అందించడంతో పాటు వాటిని సక్రమంగా పూరించుటకు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని, సిబ్బంది సహాయంతో ఏ పథకానికి లబ్ధి అవసరమో ఆ విధంగా ఫారాలు పూరించి అందజేయాలన్నారు. ఎవ్వరు తప్పుడు సమాచారం ఇవ్వరాదని, పనిచేసే వ్యవస్థను నిర్వీర్యం చేయరాదని కోరారు. ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే ఆడ బిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల వైద్య సాయం గ్యారంటీలను అమలు చేసిందని, త్వరలో అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తూ దీనివెంట రేషన్ కార్డు, ఆధార్ కార్డు జతపరిచాలన్నారు. ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారా అని ఆరా తీశారు. ప్రజల నుండి తీసుకుంటున్న దరఖాస్తులను రిజిస్టర్ లో నమోదు చేస్తున్న వివరాలను పరిశిలిస్తూ వచ్చిన ధరఖాస్తులన్నింటిని తప్పులు లేకుండా పకడ్బందీగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ గురువారం వరకు జిల్లాలోని 489 గ్రామ, వార్డులలో సభలు నిర్వహించి లబ్ధిదారుల నుండి 2,28,516 దరఖాస్తులు స్వీకరించడంతో పాటు వివిధ పథకాలు, సమస్యలకు సంబంధించి మరో 8,818 దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశిలించి ఆన్ లైన్ లో నమోదు చేయనున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలలో ఎంపిక చేసుకున్న పథకం పారదర్శకంగా అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ లక్ష్మి , తహశీల్దార్ జానకి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎండి అజ్మల్ ఖాన్, అధ్యాపకులు శుక్రవారం పద్మాజివాడి ఎక్స్ రోడ్ వద్ద ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు కే.మదన్మోహన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రతాప్ కిరణ్,మల్లయ్య,ఇష్రత్,చంద్రశేఖర్,అనంత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ వనభోజనం రద్దు చేయాలని కోరుతూ డిపో మేనేజర్

**ఐఎన్‌టియుసి... ఎస్. డబ్ల్యూ. యు. నాయకుల వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఆర్టీసీ డిపోలో ప్రభుత్వం తరఫున నిర్వహించే వన భోజనం మహొత్సవాన్ని రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం ఐఎన్‌టిసి అనుబంధ సంఘం ఎస్‌డబ్ల్యూయు డిపో నాయకులు మేనేజర్ సరిత దేవిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ నాయకులు మాట్లాడుతూ సామూహిక వనభోజనంతో సిబ్బంది సమయము డబ్బులు కేటాయించడం వలన సంస్థకు ఖర్చులు పెరిగి ఆదాయం తగ్గుతుందని, సిబ్బంది విలువైన సమయం వృధా అవుతుందని, తెలిపారు. వనభోజనం స్థానంలో సంస్థ, సిబ్బంది, అభివృద్ధికి బాండ్ డబ్బులు, డి ఎ ఏరియల్సు, జీతభత్యాల కు సంబంధించి న డబ్బులను సకాలంలో చెల్లించే విధంగా సహకరించాలని కోరారు. నూతన బస్సుల కొనుగోలు లాంటి అంశాలకు డబ్బులను వినియోగిస్తే నిరంతరం కష్టపడే కార్మికులతో పాటు, సంస్థ అభివృద్ధికి లాభం చేకూరుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి... ఎస్ డబ్ల్యూ యు అనుబంధం రాష్ట్ర కార్యదర్శి గోలి లక్ష్మణ్ తో పాటు బాన్సువాడ డిపో సెక్రటరీ కే. మల్లయ్య, నాయకులు భాస్కర్, ప్రశాంత్ రెడ్డి, బి.వి. నరసింహులు, జమీరుద్దీన్, శంకర్, బాల పాపయ్య తో పాటు తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సౌత్ క్యాంపస్‌లో ఓపెన్ డయాస్ నిర్మాణానికి భూమి పూజ



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల పరిధిలో గల సౌత్ క్యాంపస్ లో ఓపెన్ డయాస్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ప్రముఖ సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.తెలంగాణ సౌత్ క్యాంపస్ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ రిజిస్టర్ యాదగిరి సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్,అధ్యాపకులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలం లక్ష్మీదేవి పల్లి లో శుక్రవారం ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపీపీ గాల్ రెడ్డి, తహసీల్దార్ శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ప్రవీణ్ కుమార్. సర్పంచ్ సుమలత కాంగ్రెస్ నాయకులు బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, సుదర్శన్ ,తదితరులు పాల్గొన్నారు .

# బీర్కూరులో వీధి కుక్కల బీభత్సం.. పలువురిపై దాడి..ఆరుగురికి గాయాలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లోని బీర్కూరు మండల కేంద్రంలో వీధి కుక్కలు శుక్రవారం బీభత్సం సృష్టించాయి. పలువురి పై దాడి చేయగా ఆరుగురికి గాయాలయ్యాయి. వారికి చికిత్స నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఉదయం బర్లు గొర్రెలు మేపడానికి కాపర్లు వెళ్తుండగా అకస్మాత్తుగా వీధి కుక్కలు వారిపై దాడి చేసి బీభత్సం సృష్టించాయి. ఈ విషయం తెలుసుకున్న పలువురు గ్రామస్తులు వీధుల్లో ఒంటరిగా తిరగడానికి భయపడుతున్నారు. వీధి కుక్కల సంఖ్య దినం దినం పెరుగుతున్నడంతో ఇప్పుడు ఎక్కడ ఏం జరుగుతుందో తెలియక బీర్కూరు మండల కేంద్రంలో ప్రజలు భయభ్రాంతులకు జీవనం గడుపుతున్నారు. సంబంధిత అధికారులు, నాయకులు, స్పందించి వెంటనే వీధి కుక్కల సంఖ్యను తగ్గించి, సంఘటనపై సమగ్ర స్థాయిలు విచారణ జరిపి, మరోమారు ఇలాంటి ప్రమాదాలు తలెత్తకుండా జాగ్రత్త వహించి ప్రమాదాల భారీ నుండి బీర్కూరు మండల ప్రజలను కాపాడాలని వారు కోరుతున్నారు.

# గర్భిణులకు అవగాహన కల్పించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

ప్రభుత్వ ఆస్పత్రిలో నే ప్రసవాలు జరిగేలా గర్భిణులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారి యెమిమా ఆరోగ్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా డే సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసావాలు పెరిగాయని సంతృప్తి వ్యక్తం చేశారు. 100% ప్రసవాలు జరిగే విధంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు.

# జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు గంగా జమున

**అభినందించిన ఎస్జీఎఫ్ సెక్రటరీ సంగీత్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయస్థాయి అంతర్ పాఠశాలల సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన గంగ జమున ఎంపికైంది. ఇటీవల నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్టాఫ్ బాల్ అండర్ -17 పోటీలలో డిచ్పల్లి మండలం మిట్టపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న క్రీడాకారిణి గంగా జమున జిల్లా జట్టు తరఫున పాల్గొని జట్టు విజయానికి, గోల్డ్ మెడల్ సాధించడంలో కీలకపాత్ర పోషించారు. దీంతో ఈనెల 10 నుంచి 15 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని బికనీర్ లో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి గంగా జమునను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వహణ కార్యదర్శి సంగీతరావు మాట్లాడుతూ రాజస్థాన్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా గ్రామ సర్పంచ్ తెలుగు గణేష్, ఎంపీటీసీ బాల గంగాధర్, ఎస్ఎంసి చైర్మన్ మాస్ పెద్ది శ్రీనివాస్, విడిసి చైర్మన్ గోపు రాజేశ్వర్, పిఆర్టియు మండల కార్యదర్శి నరేష్ చంద్రం, పిఆర్టియు జిల్లా నాయకులు దయాల్ సింగ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజశేఖర్, పోశెట్టి, బాలరాజ్, నిరంజన్, రమాదేవి, పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు మర్కంటి గంగా మోహన్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రాణాలను కాపాడండి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి, విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒకరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరు వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై కె.జి. వీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి జాతీయ రహదారి ప్రక్కల ఉన్న గ్రామాలలో పోలీసు కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ఫస్ట్ రెస్పాండర్ గా ఉండేందుకు జాతీయ రహదారుల ప్రక్కల ఉండే పెట్రోల్ బంకులు, డాబాలలో పనిచేసే వారికి, యువతకు, ప్రథమ చికిత్స, సి.పి.ఆర్. పై అవగాహన కలిగించాలన్నారు. జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపవద్దని సూచించారు. అటవీ ప్రాంతం ఉన్న ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవలసిందిగా రవాణా శాఖాదికారికి సూచించారు. ఈ సమావేశంలో జాతీయ ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.ఎస్.రావ్, డిఎస్పీ ప్రకాష్, ఆర్ అండ్ బి డిప్యూటీ ఈ ఈ శ్రీనివాస్, ఆర్.టి.ఓ. వాణి , డిఎమ్ అండ్ హెచ్ ఓ లక్ష్మణ్ సింగ్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈ ఈ మురళి, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# నేడు చివరి ప్రజాపాలన జరిగే ప్రదేశాలు ఇవే

**టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం**

ప్రజాపాలన ఎనిమిదవ రోజు (06-01-2024) శుక్రవారం జిల్లాలోని 21 మండలాలు, 4 మున్సిపాలిటీల పరిధిలోని 70 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మండల/గ్రామ/మున్సిపాలిటీలలో గ్రామ సభల నిర్వహణ జరుగుతుందన్నారు. ఉదయం షెడ్యూల్ లో 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు కల్లూరు మండలం గోకవరం, కల్లూరు, ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా, కాచిరాజుగూడెం, కొణిజర్ల మండలం తణికెళ్ల, కూసుమంచి మండలం కోక్యాతండా, జుజ్జులరావుపేట, మధిర మండలం నిధానపురం, మధిర మున్సిపాలిటీ 11వ వార్డు, నేలకొండపల్లి మండలం అజయ్‌తండా, నేలకొండపల్లి, పెనుబల్లి మండలం లింగగూడెం, గంగదేవిపాడు రఘునాథపాలెం మండలం పాపటపల్లి, వేపకుంట్ల, సత్తుపల్లి మున్సిపాలిటీ 21 వ వార్డు, 22 వ వార్డు, సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం, సింగరేణి మండలం పేరుపల్లి, మోట్లగూడెం, తల్లాడ మండలం తెలగారం, గొల్లగూడెం, తిరుమలాయపాలెం మండలం బచ్చోడు, బీరోలు, వైరా మున్సిపాలిటీ 19 వ వార్డు, ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం, మీనవోలు గ్రామాల్లో, మధ్యాహ్నం షెడ్యూల్ లో 2.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కల్లూరు మండలం రఘునాథగూడెం, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు, ముత్తగూడెం, కూసుమంచి మండలం లోక్యాతండా, మల్లాయిగూడెం, మధిర మండలం దెందుకూరు, సిరిపురం, మధిర మున్సిపాలిటీ 7 వ వార్డు, నేలకొండపల్లి మండలం బైరవునిపాలెం, రాజారాంపేట, పెనుబల్లి మండలం ఏరుగట్ల, తాళ్ళపెంట, రఘునాథపాలెం మండలం పుటానితండా, రాజబ్‌అలీనగర్, సత్తుపల్లి మున్సిపాలిటీ 23 వ వార్డు, సత్తుపల్లి మండలం బేతుపల్లి, సింగరేణి మండలం విశ్వనాథపల్లి, రేలకాయలపల్లి, తల్లాడ మండలం గోపాలపేట, తిరుమలాయపాలెం మండలం బచ్చోడుతండా, బీరోలు, వైరా మున్సిపాలిటీ 20 వ వార్డు, 16 వ వార్డు, ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు, వేంసూరు మండలం పల్లెవాడ గ్రామాల్లో, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉదయం 4 వ డివిజన్ రాజీవ్‌నగర్‌గుట్ట, పాండురంగాపురం, 12 వ డివిజన్ నేతాజినగర్, పోలీసు హౌజింగ్ కాలనీ, 30 వ డివిజన్ పంపింగ్ వెల్‌రోడ్, 31 వ డివిజన్ జహీర్‌పుర, 45 వ డివిజన్ మామిళ్లగూడెం, 50 డివిజన్ బురహాన్‌పురం/మామిళ్ళగూడెం, 60 వ డివిజన్ రామన్నపేట, మధ్యాహ్నం 4 వ డివిజన్ రాజీవ్‌నగర్‌గుట్ట, పాండురంగాపురం, 12వ డివిజన్ నేతాజినగర్, పోలీసు హౌసింగ్‌కాలనీ, 30 వ డివిజన్ పంపింగ్‌వెల్‌రోడ్, 31 వ డివిజన్ జహీర్‌పుర, 45 వ డివిజన్ మామిళ్ళగూడెం, 50 వ డివిజన్ బురహాన్‌పురం/మామిళ్ళగూడెం, 60 వ డివిజన్ రామన్నపేట ప్రాంతాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## నేటితో ముగియనున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**




ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా డిసెంబర్ 28వ తేదీ నుంచి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ చేపట్టింది. ఈప్రక్రియకు గడువు నేటితో ముగియనుంది. ఈనేపథ్యంలో గడువు ముగిసే లోగా ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగపరుచుకోవాలని ప్రజాప్రతినిధులు సూచిస్తు న్నారు. ఐదు గ్యారంటీలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు. నేటితో తొలి దఫా ప్రజాపాలన కార్యక్రమం ముగుస్తుందని అధికారులు చెప్పారు. నాలుగు నెలలకోసారి 8 రోజులపాటు ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలి పారు. దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని వెల్లడించారు. ఇదిలావుండగా ఆది వారం నుండి ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ కొనసాగనుంది. శుక్రవారం వరకు 95 శాతం ప్రజలు తమ దరఖాస్తులను ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్లలో అందజేసారని మండల అధికారులు తెలిపారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తాం




**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**

ప్రజాపాలన ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శక ప్రకారం అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు అన్నారు. సదాశివనగర్ మండలంలోని తిరుమన్ పల్లి గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజాపాలన కార్యక్రమం శనివారంతో ముగుస్తుందని అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ఫారం నింపే సమయంలో అయోమయానికి గురి కాకుండా స్పష్టంగా వివరాలు రాయాలని సూచించారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అదేవిధంగా దీనిని రూపొందించామన్నారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, ఆర్డిఓ శ్రీనివాసరెడ్డి, ఎమ్మార్వో హిమబిందు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## పాత కక్షలతో పెళ్ళి బృందంపై కార్ తో దాడి, ఒక్కరు మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్**






పెళ్లి కూతుర్ని మెట్టినింటికి పంపించిన తరువాత జరిగిన గొడువలో అక్కడున్న వారిపై ఒక్క వ్యక్తి కార్ తో దాడి చేశాడు. ఈ ఘటనలో ఒక్క యువతి 18 మృతి చెందగా, పలువురు గాయపడిన సంఘటన చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. చేగుంట ఎస్ఐ హరిష్ తెలిపిన వివరాల ప్రకారం రెడ్డిపల్లి వడ్డెర కాలానికి చెందిన ఉప్పు వెంకటి కూతురు సువర్ణ వివాహం గురువారం జరిగింది. సాయంత్రం పెళ్లి కూతురును కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలం లక్ష్మీ దేవునిపల్లి గ్రామనికి సంతోషంగా సాగనంపారు. ఇంటికి తిరిగి వస్తుండంగా ఉప్పు నరేందర్, స్వామి గొడవ పడ్డారు. నరేందర్, స్వామిని నూకడంతో కిందపడ్డాడు. కోపంతో తన కార్ థార్ తీసుకవచ్చి అక్కడ ఉన్నవారిపై వేగంగా ఎక్కించడంతో రమ్య, దుర్గయ్య, సుజాత, యాదగిరి, సురేష్ కు తీవ్రగాయాలు అయ్యాయి. రమ్యను మెరుగైన చికిత్సకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించింది. కారును నడుపుతున్న సమయంలో భీంరావు పల్లి కి చెందిన యాదగిరి ద్వి చక్రవాహనాన్ని డీ కొనడంతో వాహనం ద్వంసం అయింది. నరేందర్ పరారీలో ఉన్నటు ఎస్ ఐ తెలిపారు.

## ఇసుక తవ్వకాలపై విచారణ చేపట్టిన అధికారులు



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం లోని బీర్పూర్ మండలం బరంగ్ ఏడి గీ, దామరంచ గ్రామాలలోన మంజీరా నదిలో ఇసుక అక్రమ రవాణా పై మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. మంత్రి కలెక్టర్ కు విచారణ చేయాలని కోరగా... బీర్కూర్ మంజీరా నదిలో నిర్మిస్తున్న చెక్ డ్యాం పేరిట జరిగిన ఇసుక దోపిడీ ఆరు ఇసుక క్వారీలో చేపట్టిన ఇసుక తవ్వకాలపై గనులు, భూగర్భ జలాలు, రెవెన్యూ, ల్యాండ్ సర్వే శాఖల అధికారులు శుక్రవారం విచారించారు. అక్రమంగా ఇసుక తవ్వకా లు జరుగుతున్నట్లు వారి కళ్ళముందే కనిపించాయి. వీటిపై వివరణ ఇవ్వడానికి అధికారులు ముందుకు రాలేదు. పూర్తిగా విచారించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని వెల్లడించారు. వారి వెంట ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు, ఉన్నారు.

## శేర్ శంకర్ తండాలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ

**టైమ్స్ ఆఫ్ వార్త రాంజంపేట - కామారెడ్డి**



రాజంపేట మండలంలోని షేర్ శంకర్ తండా గ్రామ పంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన, అభయ హస్తం ఆరు గ్యారంటీ దరఖాస్తులను తహ సీల్దార్ అనిల్ కుమార్ ఆధ్వ ర్యంలో శుక్రవారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ సంగీత,ప్రత్యేక అధికారి మల్లికార్జున బాబు,పంచాయతీ కార్య దర్శి భాగ్య లక్ష్మి,సీసీ భాగయ్య, అంగనవాడి టీచర్స్,ఆశా వర్కర్స్,ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మూర్చ వ్యాధితో పొలంలోనే రైతు మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త రామాయంపేట - మెదక్**



మెదక్ జిల్లా రామాయంపేట మండలం జాన్సీలింగాపూర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గోపి రాజు వయసు 46 తన పొలంలో పనులు చేసుకుంటుండంగా అకస్మాత్తుగా మూర్ఛ రావడంతో పొలంలొనే పడిపోయాడు. అ సమయంలో అక్కడ ఎవ్వరూ అందుబాటులో లేక పోవడంతో అతడు అక్కడిఅక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్నా గ్రామస్థులు, స్థానిక పోలీసులకు సమాచారం అందించి సంఘటన చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు

## సీనియర్, అండర్ 17 సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరాలు ప్రారంభం

**ప్రారంభించిన ఎస్జీఎఫ్ సెక్రటరీ సంగీతరావు, ప్రిన్సిపల్ గోదావరి**




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

డిచ్పల్లి మండలంలోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాల క్రీడా మైదానంలో తెలంగాణ రాష్ట్ర సీనియర్ సాఫ్ట్బాల్ మహిళల, జిల్లా అండర్-14 సాఫ్ట్ బాల్ బాలికల శిక్షణ శిబిరాలను జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సంగీతరావు, పాఠశాల ప్రిన్సిపల్ గోదావరి ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరం పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జట్టు క్రీడాకారులు ఈనెల 12 నుంచి 14 వరకు జనగాం జిల్లాలో జరగనున్న సౌత్ జోన్ జాతీయ పోటీలలో పాల్గొంటారు. అదేవిధంగా స్కూల్ గేమ్స్ జిల్లా సాఫ్ట్ బాల్ అండర్ 14 జట్టు ఈనెల 16 నుంచి 18 వరకు ఆర్మూర్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, వైస్ ప్రిన్సిపల్ దీప్తివాని, పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు నల్లూరి లత, మౌనిక, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ లు ఈ. నరేష్, వేముల మౌనిక, గంగాధర్ పాల్గొన్నారు.

## భాషా సాంస్కృతిక సంచాలకునితో సమావేశమైన నాగరాజు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

రాష్ట్ర భాషా సాంస్కృతిక సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణతో శుక్రవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకుడు, జాతీయ కళాకారుడు అంతడుపుల నాగరాజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, సంచాలకుడు మామిడి హరికృష్ణ నుండి విజ్ఞాన దివ్యాశీస్సులు పొందినట్లు తెలిపారు.

## అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ




**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. శుక్ర వారం మండలంలోని గుర్జ కుంటలో ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపీపీ గాల్ రెడ్డి. ఎంపీడీవో అనంతరావు. సుద ర్శన్ సర్పంచ్ కందటి మనో హర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఐదు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను ప్రతి ఒక్కరు అధికారులకు సమర్పించాలన్నారు .

## శుభకార్యానికి హాజరైన ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింలు



**టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:**

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త సయ్యద్ జమీల్ కూతురు వివాహ వేడుకకు శుక్రవారంహాజరై వదువరులకువారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు, తెలియజేసిన బాన్సువాడ ఏఎంసి చైర్మన్ నర్సింలు. ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ ఏఎంసి చైర్మన్ నేర్రే నర్సింలు,ఆత్మ కమిటీ డైరెక్టర్ మన్నె చిన్న సాయిలు, బోర్లం వార్డ్ సభ్యుడు మన్నె నాగభూషణం, బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు జోగోళ్ళ మోహన్, సయ్యద్ జమీల్, సయ్యద్ అఫీజ్ . హుస్సేని, తదితరులు, పాల్గొన్నారు.

## ఎల్లారం కు ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు రాక

**టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు పథకాల అమలులో భాగంగా అభయ హస్తం క్రింద ప్రజాపాలన లో భాగంగా, బిచ్కుంద మండలంలోని, ఎల్లారం గ్రామంలో, ఎక్సైజ్ శాఖ, పర్యాటక శాఖ మంత్రి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం రోజున వస్తున్నారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ శాసన సభ్యులు తోటా లక్ష్మీకాంతరావు పాల్గొంటారని అధికారులు తెలిపారు.

## అర్ధరాత్రి 8 ఇండ్లలో చోరీ చేసిన గుర్తుతెలియని దొంగలు



**టైమ్స్ ఆఫ్ వార్త అల్లాదుర్గం - మెదక్**

మెదక్ జిల్లా అల్లదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామంలో గుర్తు తెలియని దుండగులు 8 ఇండ్లలో దొంగ తనానికి పాల్పడ్డారు. భాదితుల వివరాల ప్రకారం అర్ధరాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో జరిగినట్లు తెలుస్తుంది. ఇంట్లోని బంగారం వెండి అభరణాలతో పాటు, నగదు రూపాయలు కూడా ఎత్తుకెళ్లారు. స్థానిక అల్లాదుర్గం ఎస్ ఐ ప్రవీన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

TIMES OF VARTHA (06-01-24)f_times of varha main (13-2).qxd 1/6/2024 5:49 AM Page 4



# ఇది దొరల ప్రభుత్వం కాదు..ప్రజల ప్రభుత్వమే

**గత ప్రభుత్వం మాదిరిగా పక్షపాత దరిద్రపు ఆలోచన మాది కాదు**
**పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు**
**ప్రజా పాలనలో అందరికీ అభయహస్తం**
**కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల నేస్తం**
**ఆరు గ్యారెంటీగా దరఖాస్తుల స్వీకరణ పరిశీలనలో మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గత పది సంవత్సరాల క్రితం పరిపాలించిన దొరల పాలన కాదని.. ఇది ప్రజల ప్రభుత్వమేనని మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ అర్బన్ లో ఆరు గ్యారంటీ దరఖాస్తు స్వీకరణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ప్రజల ప్రభుత్వం అని స్పష్టం చేశారు.అంతే కాకుండా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం అన్నారు.హౌఇందులో భాగంగానే ప్రజల దగ్గరికే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం అన్నారు.హౌరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.హౌగత పాలకుల మాదిరి మా పార్టీలోకి వస్తేనే ఇల్లు, పెన్షన్ ఇస్తామనే అంత దరిద్రపు ఆలోచనలు మాకు లేవన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.హౌకాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందనీ ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇచ్చే పథకాలు అమలు కాకుండా ఉంటే బాగుండని బీఆర్ఎస్ పగటి కలలు కంటుందన్నారు. తొమ్మిదేళ్లలో ఒక్కరికి కూడా రేషన్‌కార్డు ఇవ్వని ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదనీ ఎత్తి పట్టారు.హౌపేదలకు పంచిన భూములను గత ప్రభుత్వం లాక్కుందనీ, ప్రతీ డివిజన్ లో కౌంటర్ ఉంటుందనీ, జనవరి ఆరో తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారనీ తెలిపారు.హౌఅవసరం అయితే దీన్ని ఇంకా పొడిగిస్తాం లేదా నిరంతర ప్రక్రియగా చేస్తాం అని ఆయన అన్నారు. నిజామాబాద్ అర్బన్ లో ఇప్పటివరకు ఒక లక్ష దరఖాస్తు ఫారాలు అందించామని, అందులో ఈరోజు వరకు 86వేల దరఖాస్తులు స్వీకరించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశ వేణు, భక్తవత్సలం, నరాల రత్నాకర్, గడుగు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో పిఆర్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పిఆర్టీయు ఎడపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి రామారావు,మండల నోడల్ అధికారి సాయిలు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈమేరకు ఎడపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ తెలుగు మీడియంలోఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పట్ల పిఆర్టియు ఎనలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు. మండల నోడల్ అధికారి సాయిలు మాట్లాడుతూ... పిఆర్టియు క్యాలెండర్ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.అనంతరం పిఆర్టీయు మండల శాఖ అధ్యక్షుడు అభిమన్యు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ఎడపల్లి శాఖ ఎప్పుడు ముందు వుంటుందని అన్నారు. ఈకార్యక్రమములో రాష్ట్ర నాయకులు నరసింహారెడ్డి, తుఫ్రాన్ గోవర్ధన్, ఫరీద్ మండల బాధ్యులు అశోక్, నూర్జాన్ బేగం, కల్పన, మరియు ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## రోజువారి ప్రజా పాలన దరఖాస్తులు వివరాలు త్వరితగతిన అందించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



రోజువారీగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమ దరఖాస్తు వివరాలను త్వరితగతిన అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ సమావేశం మందిరంలో ప్రజా పాలన కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం జిల్లాలో రెండు లక్షల 26 వేల కుటుంబాలనుండి ఒక లక్ష 98 వేల దరఖాస్తులు స్వీకరించినట్టు అధికారులు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ తీరును వేగవంతంగా చేపట్టి నివేదికలు కూడా అదే రీతిలో అందజేయాలన్నారు. దరఖాస్తులను ఆన్లైన్ చేసేందుకు ఏర్పాట్లను చేపట్టాలని సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జెడ్పి సీఈవో రమాదేవి సిపిఓ సుబ్బారావు డి ఆర్ డి ఎ పి డి సన్యాసయ్య నియోజకవర్గంల నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు

## ఇసుక తవ్వకాలపై విచారణ చేపట్టిన అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లోని బీర్పూర్ మండలం బరంగ్ ఏడి గీ,దామరంచ గ్రామాలలోన మంజీరా నదిలో ఇసుక అక్రమ రవాణా పై మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి,మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు.మంత్రి కలెక్టర్ కు విచారణ చేయాలని కోరగా.బీర్కూర్ మంజీరా నదిలో నిర్మిస్తున్న చెక్ డ్యాం పేరిట జరిగిన ఇసుక దోపిడీ ఆరు ఇసుక క్వారీలో చేపట్టిన ఇసుక తవ్వకాలపై గనులు,భూగర్భ జలాలు,రెవెన్యూ,ల్యాండ్ సర్వే శాఖల అధికారులు శుక్రవారం విచారించారు. అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు వారి కళ్ళముందే కనిపించాయి. వీటిపై వివరణ ఇవ్వడానికి అధికారులు ముందుకు రాలేదు. పూర్తిగా విచారించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని వెల్లడించారు. వారి వెంట ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు, ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి గ్రస్తులకు నిత్యావసర సరుకుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా ఆధ్వర్యంలో అడాప్ట్ చేసుకున్న క్షయ వ్యాధి రోగులకు బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రెండు నెలలకు సరిపడు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా అధ్యక్షురాలు లయన్ కొత్తపల్లి నవిత, కార్యదర్శురాలు తూము వెంకట లక్ష్మీ, కోశాధికారి లయన్ సూరాబత్తుని అంతోనీ మేరీ, డిస్ట్రిక్ట్ సెక్రటరీ లయన్ సూరాబత్తుని శ్రీనివాస్ రావు, లయన్ సుమలత, లయన్ సుబ్బారావు, లయన్ గోపాల కృష్ణ, వైద్యురాల్లు విద్యారాణి, అంజలి జాంకర్, సూపరింటెండెంట్ కిరణ్ రాజు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కె జి బి పి ఆకస్మిత తనిఖీ.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ ఆకస్మితంగా తనిఖీ చేశారు.ఈ సందర్భముగా ఆయన 10 వ తరగతి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించి, పరీక్షల సన్నదత్తపై ఆరా తిషారు. అనంతరం కాళాశాల తరగతి గదులను పరిశీలించి, ఇంటర్ పరీక్షలకు ఎలా చదువుచున్నారని, విద్యార్తినులను ఆడిగి తెలుసుకున్నారు. ఇంటర్ పరీక్షలకు 2 నెలలే గడవున్నదని, ప్రణాళిక బద్దగా చదవాలని, అర్థకాని ప్రశ్నలకు ఒకటికి టెండుసార్లు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు.అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడుతూ 10 తరగతి, ఇంటర్ పరీక్షలలో 100% ఉత్తిర్నత సాధించేవిధంగా పకడ్బందిగా చర్యలు చేపట్టి స్పెషల్ క్లాసులు నిర్వహించాలని ఊధ్యాయులకు సూచించారు.కార్యక్రమములో జిల్లావిద్యా అధికారి దుర్గాప్రసాద్ తోపాటు,మాక్లూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక అధికారిని సి హెచ్ ప్రగతి, విద్యాలయ ఊధ్యాయులు విద్యార్థినులు యున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని తిమ్మాజీ వాడి గ్రామ ఉపసర్పంచ్ కూతురు వివాహానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి సేవాదళ్ అధ్యక్షులు బొంబోతుల లింగ గౌడ్, ఎల్లారెడ్డి యూత్ అధ్యక్షులు సంపత్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగయ్య, శ్రీనివాస్ గౌడ్, పొన్న దేవేందర్, దానే రాములు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ సమస్యల పై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందిస్తాం

**యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కే. శ్రీశైలం**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

డిచ్పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను త్వరలో అందించనున్నామని తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కే. శ్రీశైలం అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ముందు నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ యూనివర్సిటీలో ఉన్న నిధుల సమస్య, బోధన, బోధనేతర సిబ్బంది సమస్య, అవినీతి అక్రమాలపై ఏ ఇతర సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకొస్తే మేము ప్రభుత్వం దృష్టికి మా వంతుగా తీసుకెళ్తాం అన్నారు. అదేవిధంగా యూనివర్సిటీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడు చౌదర్పల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిలు రాజేందర్, సాగర్ నాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు ఇప్పించండి

**వంట కార్మికుల సంఘం ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులు, కార్మికుల జీతాలు ఇప్పించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ కు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్లులు పెండింగ్లో ఉండటంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అయినప్పటికీ ఒంటిమిది ఆభరణాలు తాకట్టుపెట్టి ఈ పథకాన్ని నడిపిస్తున్నామని మా పోతున్నారు. పైగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోయిందన్నారు. ఒకపక్క బిల్లులు అందక ఇబ్బందులు ఎదుర్కొంటూనే పెరిగిన ధరలు పట్టుకుంటూ కోడిగుడ్డు ఇతర కూరగాయలను వివరించారు. దీనిపైనే ఆధారపడి ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ సమస్యను పరిష్కరించి తమ పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ పి. యాదిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## రాముల వారి అక్షతలకు భారీ స్పందన

టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.





అయోధ్య నుండి వచ్చిన శ్రీరామ అక్షింతల యొక్క వితరణ కార్యక్రమానికి ప్రజల నుండి స్పందన బాగుందని శ్రీ రామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సంయోజక్ భాను దాస్ ఎన్నావారశ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద కొడప్గల్ మండలాల్లో కలిపి 52 గ్రామాలలో వితరణ కార్యక్రమం జరుగుతుందని, ప్రతి ఇంటికి రాములవారి అక్షింతలు, కరపత్రం, ఫోటో అందించడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. బిచ్కుంద మండల కేంద్రంలో వాసవి మహిళా సంఘం, పద్మశాలి మహిళా సంఘం ,15 మహిళా సంఘాలతో మరియు పురుషులలో 20 గ్రూపులతో ఏర్పాటుచేసి వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు .అన్ని గ్రామాలలో వితరణ ఎనిమిదో తారీకు వరకు పూర్తవుతుందని ఆయన అన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
06-01-2024


# దివ్యాంగ విద్యార్థులకు ఉచిత మందులు, వైద్యం అందిస్తాం

## ప్రివెంటివ్ డెంటిస్ట్ హెచ్ ఓ డి డాక్టర్ రత్నాదిత్య

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






మేఘన దంతా వైద్యశాల పీడియాట్రిక్ ప్రివెంటివ్ డెంటిస్ట్ విభాగం ఆధ్వర్యంలో దివ్యంగ విద్యార్థులకు, అంద విద్యార్థులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని హెచ్ ఓ డి డాక్టర్ ఏ. రత్నాదిత్య అన్నారు. నగరంలోని మారుతీ నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో మేఘన డెంటల్ కాలేజ్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్నాదిత్య మాట్లాడుతూ.. దంతాలను శుభ్రపరచుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. దీని పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. ఏమైనా దంత సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా అందులో పాఠశాలలో చదువుతున్న సుమారు 70 మంది విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బ్రష్ లు, పేస్టులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ అనూష, రీడర్ డాక్టర్ కవిత, ఐడిఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నిఖిత, ఎండీఎస్ విద్యార్థి డాక్టర్ అరవింద్, స్నేహ సొసైటీ కార్యదర్శి సూరి సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, ఎం డి ఎస్ పి జి విద్యార్థులు, బీడీఎస్ విద్యార్థులు, మానసిక, ఆంధ వికలాంగులు పాల్గొన్నారు.

# జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు సుద్దపల్లి క్రీడాకారులు బిందు, సుహాన శ్రీ



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఈనెల 10 నుంచి 16 వరకు రాజస్థాన్ రాష్ట్రం బికినీర్ లో జరగనున్న 67వ స్కూల్ గేమ్స్ జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి క్రీడాకారులు బిందు,సుహాన శ్రీ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ గోదావరి తెలిపారు.ఇటీవల నిర్మల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటలలో జిల్లా జట్టు తరుపున పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యారని తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కోఫురి సంగీతరావు,జిల్లా సాఫ్ట్ బాల్ అసోసి యేషన్ ప్రధాన కార్య దర్శి మర్కంటి గంగా మోహన్,పాఠశాల సీనియర్ వైస్ ప్రిన్సిపల్ దీప్తి వాణి,జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వనిత,వ్యాయామ ఉపా ధ్యాయులు నల్లూరి లత, మౌనిక పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి

## అధికారులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, 4 మున్సిపాలిటీల్లో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలతో సమర్ధవంతంగా నీటి సరఫరాను అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ సమావేశపు మందిరంలో వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలపై ఆర్‌డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, ఇర్రిగేషన్, విద్యుత్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 4 మునిసిపాలిటీలు, 589 గ్రామాల నివాస ప్రాంతాలలోని జనాభా ఎంత, జనాభాకు సరిపోయేంత నీరు లభ్యతపై సమీక్షించారు. జిల్లాలో ఉన్న త్రాగునీటి వనరులు, వాటిలో నీటి లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో అమృత్ పథకం క్రింద 18 ఇఎల్ఎస్ఆర్ ల నిర్మాణం చేపట్టి 16 నిర్మాణాలు పూర్తిచేసుకుని, వాడకంలోకి తెచ్చామన్నారు. మిగతా 2 నిర్మాణాలు వారం లోపు పూర్తి చేసి, అందుబాటులోకి తేవాలన్నారు. 685 కిలోమీటర్ల మేర పైప్ లైన్ ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటీలో ఒక ఇఎల్ఎస్ఆర్, 27.42 కిలోమీటర్ల పైప్ లైన్ పనులు మంజూరు చేసుకొని, 93 శాతం మేర పూర్తి కాగా, మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మధిర పట్టణంలో 104.01 కిలోమీటర్ల పైప్ లైన్, 5 నిర్మాణాలు మంజూరు చేసుకొని, 91 శాతం పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. గత అనుభవాల దృష్టిలో పెట్టుకొని, సమస్యాత్మక ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. త్రాగునీటి సరఫరాకు చేపట్టాల్సిన పనుల మంజూరుకు ప్రతిపాదనలు ఉన్నచోట వెంటనే సమర్పించాలన్నారు. కార్యాలయాలు, డే, రెసిడెన్షియల్ విద్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు తదితర అన్ని ప్రభుత్వ సంస్థల్లో మిషన్ భగీరథ కనెక్షన్లు ఇచ్చి, నీటి సరఫరా చేయాలన్నారు.ఈ సమీక్ష లో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మిషన్ భగీరథ ఎస్ఇ సదా శివకుమార్, ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, మునిసిపల్, విద్యుత్, ఇర్రిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అందుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ జన్మదిన సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ లో నిర్వహించారు. చదవలేని అందుల కోసం లూయిస్ బ్రెయిలీ లిపి ని ప్రత్యేకంగా అందుల కోసం తయారు చేసిన అతని జన్మ దినన్ని పురస్కరించుకొని స్నేహ సొసైటీ లో చూపు లేని బాల బాలికల మధ్యలో లూయిస్ బ్రెయిలీ జన్మ దినాన్ని పురస్కరించుకుని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బస్సా ఆంజనేయులు కేక్ కట్ చేసి వారితో మేము ఉన్నాము అనీ భరోసా కల్పించారు. కళ్ళు లేని అందులకు నిర్వాహకులైన సిద్దయ్య దంపతులు చేస్తున్నా సేవలు వేల కట్టలేనిది అన్నారు. నిరంతరం వారికి సేవలు అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడుతున్న నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సూరి సిద్ధయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపె రవీందర్, డాక్టర్ శ్రీశైలం, చైర్మన్ నిజాంబాద్ డివిజన్, ఇసి మెంబర్ టౌన్ బాబా శ్రీనివాస్, కార్యదర్శి అరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సునీల్ దత్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



ఖమ్మం పోలీస్ కమిషనర్గా సునీల్ దత్ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సీపీ విష్ణు యస్. వారియర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.2014 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి సునీల్ దత్ ప్రస్తుతం హైద్రాబాద్ సిటీ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా విధులు నిర్వర్తిస్తూ ఖమ్మం సీపీగా బదిలీ అయ్యారు. గతంలో భద్రాచలం ఏఎస్పీగా, జాగిత్యాల ఏస్పీగా భద్రాద్రికొత్తగూడెం ఎస్పీగా పనిచేశారు. 2022 జులై నెలలో హైద్రాబాద్ డీసీపీగా బదిలీపై వెళ్ళారు. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో ఈరోజు ఖమ్మం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు.

# కూచిపూడి కళావైభవంలో అలరించిన సునార్కర్ ఆరాధ్య



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కై నిర్వహించిన కూచిపూడి కళా వైభవంలో పట్టణానికి చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని సునార్కర్ ఆరాధ్య వీక్షకులను తన నృత్యంతో విశేషంగా అలరించింది. శుక్రవారం పట్టణంలోని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్ మాట్లాడుతూ, కూచిపూడి కళా వైభవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క లు హాజరయ్యారని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాఠశాల విద్యార్థిని సునార్కర్ ఆరాధ్య ప్రదర్శన ఇవ్వడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఆరాధ్య భవిష్యత్తులో నిర్వహించూ సాంస్కృతిక కార్యక్రమాలకు తమ ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆరాధ్యను పాఠశాల యాజమాన్యం చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం ఎం రాజు, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రైమరీ ఇంచార్జ్ సునీత, డీన్ ఎర్ర సంపత్, అర్చన, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తులను పూర్తిస్థాయిలో సంక్రాంతి లోపు ఆన్లైన్లో నమోదు చేయాలి



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజాపాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసే అంశంపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపొందించిందని, మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ ఆపరేటర్ లు ఆన్ లైన్ ప్రజాపాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చి తమ దరఖాస్తులు సమర్పించారని, అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు సదరు దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం చాలా కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి చిన్న పొరపాటు కూడా లేకుండా ఆన్లైన్లో భద్రపరచాలని కలెక్టర్ అన్నారు. ప్రజాపాలన వెబ్ సైట్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు లాగిన్ అందిస్తామని, మండలాలలో అవసరమైన మేర కంప్యూటర్లు, వేగవంతమైన అంతర్జాలం మొదలగు ఏర్పాట్లు చేశామని, వెంటనే దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయడం ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన జనవరి 17 గడువు ఉన్నప్పటికీ, మన జిల్లాలో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులను పూర్తిస్థాయిలో సంక్రాంతి లోపు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు నెంబర్, వారి కుటుంబ సభ్యుల వివరాలు, వారు దరఖాస్తు చేసుకున్న పథకాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ అన్నారు. ఆన్లైన్ ప్రక్రియ సూచించిన కేంద్రాలు, ఎంపిడివో, తహసీల్దార్, మునిసిపల్ కార్యాలయాలు తదితర దగ్గర మాత్రమే చేపట్టాలని ఆయన తెలిపారు. పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం చేసినట్లు, ప్రక్రియను వారి సమక్షంలో చేపట్టాలని, సందేహాలుంటే వారితో నివృత్తి చేసుకోవాలని ఆయన అన్నారు. దరఖాస్తుల్లో ఉన్న వివరాలు నమోదు చేయాలని, యూజర్ ఐడి, లాగిన్ లు గోప్యంగా ఉంచాలని, ఇతరులకు ఇవ్వవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, డిపిఓ హరికిషన్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎంపీపీ పూర్ణయ్య



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలంలోని నాగులవంచ, రామకృష్ణాపురం గ్రామాల్లో ప్రజా పాలన లో 6 గ్యారంటీల పథకానికి దరఖాస్తులు ఇవ్వడానికి ముమ్మరంగా గ్రామస్తులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలోచింతకాని మండల ఎంపీపీ కోపూరి పూర్ణయ్య,ఎంపీటీసీలు 1.కంభం సరోజిని, 2.మునుకుంట్ల నాగరత్నమ్మ, సర్పంచ్ ఆలస్యం నాగమణి, ఎంపీటీసీ భారతమ్మ, సర్పంచ్ కన్నబోయిన కుటుంబరావు,తహసిల్దార్ ఏ రమేష్, ఎంపీడీవో శ్రీనివాస్ రావు,ఎంపీ ఓ మల్లెల రవీందర్ ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, కూరపాటి కిషోర్, బందెల నాగార్జున,బసవయ్య, వెంకటేశ్వర్లు, వీరభద్రం,అంజయ్య, గోవిందరావు,లక్ష్మీనారాయణ,పిల్లి శ్రీను ఆయా గ్రామ కాంగ్రెస్ నేతలు,గ్రామ ప్రజలు,పంచాయతీ సిబ్బంది బాటం పని రాజు, గోపి ,నరేష్, కొండలు, భాష, బుచ్చిబాబు, రాజీవ్ , పద్మ, యశోద పాల్గొన్నారు.

# ఉత్తమ దంపతులుగా ఉప్పులేటి గోపిక నరేష్ లు

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-



తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల్లో పట్టణానికి చెందిన అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పులేటి నరేష్, రాష్ట్ర మహిళ కో కన్వీనర్ ఉప్పులేటి గోపిక లను ఉత్తమ దంపతులుగా ఎంపిక చేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మోత్కూరి యాదయ్య, గౌరవ అధ్యక్షుడు జాన్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దారం మధు, ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్, విస్డం ఫండ్ రాష్ట్ర కన్వీనర్ కన్నూరి శ్రీశైలం, సెక్యూరిటి ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్ దాసారపు సదానందం, రాష్ట్ర మహిళ కన్వీనర్ వర్కల విజయ కుమారి లు ఉప్పులేటి గోపిక నరేష్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీడి వెంకటస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు సంగపట్ల మల్లేష్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు చిలుముల సంజీవ్, ప్రధాన కార్యదర్శి కేవల్ మూర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కొండి సత్యం,నాయకులు ఆవునూరి అంజయ్య,కోటగిరి ఎల్లయ్య,నేరళ్ల లక్ష్మణ్,జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంజాయిల గంగాధర్,నాయకులు టేకుమల్ల ఆనంద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
06-01-2024


## జాతీయస్థాయి కబడ్డీ టోర్నీకి బానోత్ విష్ణు

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయస్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి బానోత్ విష్ణు ఎంపికయ్యాడు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన విష్ణు తెలంగాణ రాష్ట్ర అండర్ 17 బాలుర జట్టులో చోటును సాధించాడు. దీంతో ఈనెల 7 నుంచి 11 వరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జాతీయస్థాయి అంతర్ పాఠశాలల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించను న్నాడు. ఐదు రోజులపాటు కామారెడ్డి జిల్లా కేంద్రంలో పండుగ వాతావరణంలో నిర్వహించే జాతీయ స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో దేశవ్యాప్తంగా సుమారు 44 జట్లు పాల్గొన్న ఉన్నాయని వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల నిర్వహణ కార్యదర్శి నయాబ్ రసూల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, గ్రామ సర్పంచ్ పాశం నర్సింలు, సత్తెమ్మ, ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, పిఏసిఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ నామాల గంగాధర్, కాంగ్రెస్ నాయకుడు నవీన్ గౌడ్, టిఆర్ఎస్ నాయకుడు కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ మల్లారెడ్డి, వీడిసి అధ్యక్షుడు మోహన్, హాస్టల్ వార్డెన్ దేవేందర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్ తదితరులు విష్ణు జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## నూతన సీఎండికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్టీ అసోసియేషన్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త -మందమర్రి




సింగరేణి సంస్థ నూతన సిఎండి గా బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ ను శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో ఏరియా ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ గొల్ల రమేష్ ఆధ్వర్యంలో అసోసియేషన్ నాయకులు సుమారు 60మంది మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ, ఏరియా ప్రధాన కార్యదర్శి అంగోతు రవికుమార్, నాయకులు భూక్య నాగేశ్వరరావు, భూక్య వీరన్న, బానోతు నాగేశ్వరరావు, అంగోతు సురేష్, వడ్త్యా వెంకన్న, పాల్త్య కృష్ణ ప్రసాద్, బానోతు బాసు, జరపల రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ దరఖాస్తులు చేసుకోండి

**అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**

**నూతన బ్యూలా క్లాస్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఆరోగ్య మాత దేవాలయంలో దివ్య బలి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే**

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలు పొందేందుకు అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శుక్రవారం చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ప్రజా పాలన గ్రామసభలను సందర్శించి ప్రజలు ఇస్తున్న దరఖాస్తులను నేరుగా పరిశీలించారు. అనంతరం దరఖాస్తారులకు, అధికారులకు, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరు పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే రెండు పథకాలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. మిగతా వాటిని కూడా త్వరలోనే అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇది ప్రజా పాలన ప్రభుత్వం మని ఇక్కడ ఎలాంటి అవుతవుకులకు తావు లేదన్నారు. ప్రభుత్వ లబ్ధిదారులకు ఉచితంగా దరఖాస్తు ఫాములను అందజేయడమే కాకుండా వాటిని నేరుగా అధికారులకు ఇచ్చే కార్యక్రమం కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్కడి నుంచి చంద్రుగొండ మండల కేంద్రంలో గంజాయి శ్రీను నూతనంగా ఏర్పాటు చేసిన బ్యూలా క్లాస్ స్టోర్ అండ్ రెడీమేడ్ షోరూంను శాసనసభ్యులు లాంఛనంగా ప్రారంభించారు. అయ్యన్నపాలెం ఆరోగ్య మాత దేవాలయంలో జరుగుతున్న దివ్య బలిపూజ కార్యక్రమంలో పాల్గొని నూతనంగా ఉపగురువు లూకాస్ చాపలమడుగు (ఓ.సి.డి) గురు పట్టాభిషేకంలో పాల్గొని ఫాదర్ ను శాలువతో సత్కరించారు. ఆయనతోపాటు మరో ఆరుగురు (ఓ.సీ.డి)లను కూడా శాలువాలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను రెవ రెండ్ ఫాదర్ కిన్నెర రమేష్ శాలువా మెమొంటో ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యమకారులను ఆదుకోవాలి

**తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది. శుక్రవారం చంద్రుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన ఉద్యమకారుల సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. ముందుగా మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు ను కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఉద్యమకారుల డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం కోసం అప్పటి జేఏసీ పిలుపు మేరకు జేఏసీ ఇచ్చిన ఆదేశాలను ఉమ్మడి మండలంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆనాటి ఉద్యమంలో పోలీసులు తమపై ఎన్నో కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అయినా కూడా ఎక్కడ వెనుక అడుగు వేయకుండా స్వరాష్ట్రం సాధించుకోవడంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. స్వరాష్ట్ర ఉద్యమంలో ఏండ్ల పాటు పోరాటాలు చేసిన తాము ఆర్థికంగా తీవ్ర వెనుకబాటుకు గురయ్యామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాలు ఉద్యమకారులకు వర్తించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు గాదె లింగయ్య, ఎస్కే జాఫర్, రామిశెట్టి సైదయ్య, గుగులోతు రమేష్, ఆకుల శ్రీనివాసరావు, సమ్మెట రమేష్, సుంకర రామారావు, అంచ కృష్ణ, యాకయ్య, తేజవత్ బీముడు, చల్లపల్లి రాజా, ముస్తఫా, దుంప అర్జున్, సులగం శ్రీను, అశోకు, తిరుపతి, ఎస్కే అన్వర్, ఎండి నావీద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులను పూర్తి అవగాహనతో ఆన్‌లైన్ చేపట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రజాపాలన దరఖాస్తులను ముందుగా ఒకసారి చదువుకోవాలని పూర్తి అవగాహన తోనే ఆన్లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. శుక్రవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో ప్రజా పాలన కార్యక్రమంలో అభయహస్తం పథకాల క్రింద స్వీకరిస్తున్న దరఖాస్తులను ఆన్లైన్ చేపట్టేందుకు అదనపు కలెక్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో మాస్టర్ శిక్షకులచే 250 మందికి శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులు ప్రతి ఒక్క దానిపై మాస్టర్ శిక్షకుల చే శిక్షకు హాజరైన వారికి వివరిస్తూ అనుమానాలు ఉంటే అడిగి తెలుసుకోవాలని తప్పులు మాత్రం చేయరాదన్నారు. ఆన్లైన్ చేసిన ప్రతి దరఖాస్తుకు నెంబర్ వస్తుందని ఆ నెంబర్ను దరఖాస్తుపై నమోదు చేయాలని దరఖాస్తులు సూచించిన సెల్ నెంబర్ కు కూడా మెసేజ్ వస్తుందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో అందించిన దరఖాస్తు ఆన్లైన్ అయిన తర్వాత ఏ దశలో ఉందో పోర్టల్ లో తమ సెల్లుకు వచ్చిన మెసేజ్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. ప్రతి దరఖాస్తులు దరఖాస్తుదారుడు ఏవిధంగా సమాచారాన్ని పొందుపరుస్తారో అదే సమాచారాన్ని ఆన్లైన్లో పొందుపరచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మార్పులు, చేర్పులు చేయరాదన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో అందించిన ప్రతి దరఖాస్తు కు ప్రభుత్వ సిబ్బందికి ఐదు రూపాయలు, ప్రైవేట్ సిబ్బందికి 15 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు అలివేలు నరసింహారావు నియోజకవర్గ నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, సాంకేతిక అధికారులు,4 మాస్టర్ ట్రైనర్లు , 250 మంది సిబ్బంది పాల్గొంటున్నారు.

## డిజే యజమానిపై కేసు నమోదు, డిజే సీజ్

**పట్టణ ఎస్సై చంద్రకుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిజేలపై నిషేధం ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ గురువారం రాత్రి పట్టణంలోని మార్కెట్ ఏరియాలో పెళ్లి భరాత్ లో డీజే నడుపుతూ, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారనే సమాచారంతో అక్కడికి వెళ్లిన బ్లూ కోల్ట్ పోలీస్ కానిస్టేబుల్ పై దురుసుగా ప్రవర్తించిన డీజే యజమాని మహమ్మద్ సుల్తాన్ అలియాస్ చోటు పై కేసు నమోదు చేయడంతో పాటు డిజేను సీజ్ చేయడం జరిగిందని పట్టణ ఎస్సై పి చంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిజే సౌండ్స్ వాడటం వలన చిన్న పిల్లలు, వృద్ధులు, గుండెకు సంబంధించిన జబ్బులు కలవారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నదని, అదే విధంగా చదువుకునే పిల్లలకు సైతం ఇబ్బంది కలిగే అవకాశం ఉన్నందున ఎవరు డిజే సౌండ్స్ వినియోగించారాదని సూచించారు. ఎవరైనా నిషేధాజ్ఞలను ఉల్లంఘించి, బహిరంగ ప్రదేశాలలో ముఖ్యంగా పెళ్లిళ్ల భరాత్ లలో డిజే సౌండ్స్ వాడినట్లయితే డిజే యజమానులతో పాటు నిర్వాహకులపై సైతం కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రభుత్వం స్పందించి కె.యూలో సమగ్ర విచారణ చేపట్టాలి

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




కాకతీయ యూనివర్సిటీలో లంచం తీసుకుంటూ పట్టుబడిన కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్(ఏ.ఆర్) కిష్టయ్యను ఉద్యోగం నుంచి తొలగించి, కేయూలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పిడిఎస్ యు ఆధ్వర్యంలో కేయూలో అవినీతి, లంచగొండు అధికారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో గత కొంతకాలంగా అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని, ఒకే వ్యక్తికి మూడు నాలుగు పరిపాలన పదవులు కట్టబెట్టడంతో అవినీతి పెరిగిపోతున్నదని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా అభివృద్ధి, హాస్టల్ నిర్వహణ, ట్యూషన్ ఫీజులు ఇతర రుసుముల స్వీకరణలో కొంతమంది యూనివర్సిటీ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ సమగ్ర విచారణ జరిపి అరికట్టడంలో గత ప్రభుత్వం విఫలమైందని గుర్తు చేశారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రిటైర్డ్ అయిన ప్రొఫెసర్ల పరిపాలన పదవులు రద్దు చేయాలని, గతంలో పెంచిన ఫీజులపై, హాస్టల్ నిర్వాహణలో, అభివృద్ధి పేరిట జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. యూనివర్సిటీలో ఏ ఆర్ కిష్టయ్య లంచం ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేయు విసి, రిజిస్ట్రార్ లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కేయూ నాయకులు అశోక్, రమేష్, శ్రీను, పృధ్వి, రాజ్ కుమార్, శంకర్, గౌతం, శేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



కే.ఎల్.వి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కోట యాదగిరి తండ్రి కోట వీరస్వామి 20వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వరంగల్ నగరంలోని పట్టణ నిరాశ్రయుల ఆశ్రమం డాన్ బోస్కో, నవజీవన్ వరంగల్ ఆశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉంటున్న నిరాశ్రయులకు సుమారు 50 మందికి వారు చలికి వణుకుతున్నారని తెలుసుకుని దుప్పట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరము సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని యాదగిరి తెలిపారు.

TIMES OF VARTHA (06-01-24)f_times of varha main (13-2).qxd 1/6/2024 5:49 AM Page 7



## మహబూబాబాద్ నూతన జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన అద్వైత్ కుమార్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా అద్వైత్ కుమార్ సింగ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఐ డి ఓ సి కి వచ్చిన నూతన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డేవిడ్ జడ్పిసిఈఓ రమాదేవి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తాసిల్దారులు ఇతర శాఖల సిబ్బంది , పాత్రికేయులు నూతన కలెక్టర్ గా నియమితులైన అద్వైత్ కుమార్ సింగ్ ను కలిసి చెట్లు, బొకేలు, పుష్పగుచ్చాలు, స్వీట్స్ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఏఈకి వినతిపత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అంతోటి వెంకటేశ్వర్లు ఇంటి నుంచి నారపోగు జాన్ సైమన్ ఇంటి వరకు సింగిల్ ఫేస్ విద్యుత్ లైన్ ఉండటం వల్లన గృహ ఉపకరణాలు కాలిపోయి అంతరాయం కలుగుతుందని , త్రీఫేస్ లైన్ లేకపోవడం వల్లే ఇలాంటి ఇబ్బందికరమైన విద్యుత్ సమస్యలు నెలకొన్నాయని, వీలైనంత త్వరలో మా కాలనీలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని బోనకల్ మండల విద్యుత్ శాఖ అధికారి ఏఈ కి శుక్రవారం ఎస్సీ కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మోర్ల మహేశ్వర రావు ,నారపోగు జాన్ సైమన్ ,అంతోటి వెంకటేశ్వర్లు ,నారపాగు విజయ్ ,సోమపొంగు తిరుపతి రావు , కోట గాంధీ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సిఎండి తో సమావేశమైన శైలేంద్ర సత్యనారాయణ

టైమ్స్ అఫ్ వార్త - మందమర్రి



సింగరేణి సంస్థ నూతన చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) గా బాధ్యతలు చేపట్టిన ఎన్ బలరాం నాయక్ ను శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన సిఎండి బలరాం నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏరియాలో గత సంవత్సరం నుండి ఓసీలలో పని చేసే కొంతమంది కార్మికులకు ఇంటి అద్దె (హెచ్ఆర్ఏ) చెల్లించడం లేదని, వెంటనే హెచ్ఆర్ఏ చెల్లించేలాగా చూడాలని వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన సిఎండి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు సత్యనారాయణ తెలిపారు.

## ప్రజల వద్దకు పాలన తేవాలనే సత్సల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



ప్రజల వద్దకు పాలన తేవాలనే సత్సల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి, గ్యారంటీల అమలుకు కార్యాచరణ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నగరంలోని 54వ డివిజన్, రఘునాథపాలెం మండలం సూర్య తాండ, రాంక్యా తాండ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం క్రింద ఐదు గ్యారెంటీలకు దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించేందుకు జిల్లా, మండల ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రజల మధ్యకే వచ్చిందని అన్నారు. 28 డిసెంబర్ నుండి జనవరి 6 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో, వార్డుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించి, దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు, ప్రజాపాలన సభ రోజున వీలుకాని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని, తమ దరఖాస్తును శనివారం లోపు తమ తమ గ్రామపంచాయితి కార్యాలయాలు, వార్డు కార్యాలయాల్లో అధికారులకు అందజేయాలని మంత్రి అన్నారు. ఆరు గ్యారెంటీలకు మంత్రుల ప్రమాణస్వీకారం జరిగిన రెండు గంటల్లోనే కేబినెట్ సమావేశం ఏర్పాటుచేసి, చట్టబద్దత కల్పించినట్లు ఆయన తెలిపారు. రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే అందించి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో, గుర్తించబడిన కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్స కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద 5 లక్షల పరిమితిని, పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. మిగతా పథకాలు అమలు చేయడానికి మీరు ఎక్కడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంటింటికి వస్తాయని, ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఫలాలు అందరికి అందుతాయని అన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తు సమర్పణకు వచ్చిన ప్రజలతో, ఏ ఏ పథకాల కొరకు దరఖాస్తు చేసింది అడిగి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పథకాల అమలు చేస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 54వ డివిజన్ కార్పొరేటర్ మంజుల నరేందర్, కార్పొరేటర్ కమర్తపు మురళి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు సహాయం చేయడం అభినందనీయం

### అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ



టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



కూతురు జ్ఞాపకాలు కలకాలం ఉండాలనే లక్ష్యంతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయటం అభినందించదగ్గ విషయమని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని మద్దుకూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జాయ్ స్మైల్ ఫౌండేషన్ ను శాసన సభ్యులు జారే ఆదినారాయణ ప్రారంభించారు. గత సంవత్సరం తోటి స్నేహితులతో ఆడుకుంటూ ప్రమాదవాస్తు నీటి తొట్టిలో పడి కుంజా రామకృష్ణ (జడ్సన్) ఏడాదిన్నర కూతురు మృతి చెందింది. అప్పటినుంచి వారు కూతురు జ్ఞాపకాలను మర్చిపోలేక అనేక రకాలుగా ఆవేదన చెందారు. ఆమె జ్ఞాపకాలు కలకాలం ఉండాలనే ఉద్దేశంతో కూతురు పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా నేడు శాసనసభ్యులు చేతుల మీదుగా ఫౌండేషన్ ప్రారంభించి నిరుపేదలకు బట్టలు, రంగులు, 9, 10వ, తరగతి, విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ను ఫౌండేషన్ ద్వారా ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.. కూతురు జ్ఞాపకాలు చెరిగిపోకుండా ఉండేందుకు ఫౌండేషన్ ఏర్పాటు చేసి నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ మరింతగా అభివృద్ధి చెంది పేదలకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్దం వినోద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, బ్రదర్స్ ఆర్ఆర్ రాజు, కిరణ్ పాలు, ఫాస్టర్స్ ఏసురత్నం, లాజరస్, ఆంధ్రయ్య, ధనసరి మోసి, సంజీవరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వినోద్‌తో సమావేశమైన ఏరియా జిఎం మనోహర్



టైమ్స్ అఫ్ వార్త - మందమర్రి

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను సింగరేణి సంస్థ ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, మొక్కను బహుకరించారు.

## రాందేవ్ అస్పత్రిలో ఆరోగ్య భద్రత పై నైపుణ్యతను (స్కిల్ డెవలప్మెంట్) పెంచేందుకు ప్రత్యేక తరగతులు




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రాందేవ్ అస్పత్రి లో ఆరోగ్య భద్రత పై నైపుణ్యతను (స్కిల్ డెవలప్మెంట్ ) పెంచేందుకు గాను ప్రత్యేక తరగతులను నిర్వహించనున్నారు. ఈ నెల 8 వ తేదీ నుంచి తరగతులు మొదలు కానున్నాయి. హెూమ్ హెల్త్ ఎయిడ్ కోర్స్ లో ప్రవేశాలకు అస్పత్రి వర్గాలు ఆసక్తి గలవారి వద్ద నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. 9 వారాల పాటు సాగె శిక్షణ కు కనీసం 10 వ తరగతి వరకు చదువుకున్న వారు అర్హులు. ఆసక్తి కలిగిన వారు ఈ కింది అడ్రస్ కు నేరుగా సంప్రదించాలి.. కుముదిని దేవి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, రాందేవ్ రావ్ హాస్పిటల్, మెట్రో పిల్లర్ నెంబర్ . ఏ 777, అపోజిట్ . వివేకానంద నగర్ కాలనీ జంక్షన్, కూకట్ పల్లి, హైదరాబాద్.. కాంటాక్ట్ నెంబర్ :9059544844

## జడ్పీటీసీ మాలోత్ ప్రియాంక-రామకృష్ణలను ఆశీర్వదించిన మాజీ మంత్రి పువ్వాడ

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



ఖమ్మం నగరం లక్ష్మి గార్డెన్స్ నందు జరిగిన రఘునాదపాలెం మండల జడ్పీటీసీ మాలోత్ ప్రియాంక-రామకృష్ణ వివాహానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం., యస్ ఆర్ గార్డెన్స్ నందు జరిగిన ప్రముఖ వ్యాపారి కటకం గిరి కుమార్తె సంతోషి నిఖిత-శ్రీ విధుల్ నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరుల ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఎ యం సి చైర్మన్ దోరేపల్లి శ్వేత, ఆర్ జె సి కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, గోలి అనూప్, గోలి చిన్నా, మందడపు నర్సింహారావు, తుమ్మలపల్లి మోహనరావు, లక్ష్మణ నాయక్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలో రెండు రోజుల పర్యటన

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలో రెండు రోజుల పాటు (శని, ఆదివారం) పర్యటిస్తారు. శనివారం ఉదయం 6 గంటలకు హైదరాబాద్ ప్రజాభవన్ నుంచి బయలుదేరి ఉదయం 10:30 గంటలకు మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండల కేంద్రానికి చేరుకుంటారు. ఎర్రుపాలెం లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మిషన్ భగీరథ పథకంపై అధికారులతో సమీక్ష చేస్తారు.లిమధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి వరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రికి మధిర క్యాంపు కార్యాలయంలో బస చేస్తారు.

### ఆదివారం షెడ్యూల్

ఉదయం 10 గంటలకు మధిర క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి ఉదయం 10:45 గంటలకు చేరుకొని స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొన్న ఖమ్మం క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు ప్రజాభవన్ కు చేరుకుంటారు.

## ఘనంగా పాత్రికేయుడు జన్మదిన వేడుకలు



టైమ్స్ అఫ్ వార్త - మందమర్రి

పట్టణంలో ప్రముఖ దినపత్రికలో పాత్రికేయుడిగా విధులు నిర్వహిస్తున్న పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ జాడ క్రాంతి కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి పాత్రికేయులు, కుటుంబ సభ్యులు, మిత్రులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆయనచే కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మడ్డి వేణుగోపాల్, ఎండి హుస్సేన్, మహ్మద్ ఖాసీం, క్రాంతి కుమార్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి వరకు దరఖాస్తులు స్వీకరిస్తామం

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



అర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు జనవరి 6 వరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆయన అన్నారు. ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్యారంటీ పథకాలతో పాటు ఏ ఇతర అంశంపై ప్రజలు అధికంగా దరఖాస్తు సమర్పిస్తున్నారనే అంశాన్ని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో దరఖాస్తులను నింపడంలో ఏవైన సందేహాలుంటే నివృత్తి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడిపూజ..

### అధిక సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు

### భక్తి గీతాలతో అలరించిన శ్రీసాయి మణికంఠ భక్త మండలి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రతీ ఏటా కార్తీకమాసం మొదలు కాగానే అయ్యప్ప దీక్షలు ప్రారంభమవుతాయి. ఎంతో కఠోర నియమాలను ఆచరిస్తూ భక్తి శ్రద్ధలతో హిందువులు అయ్యప్ప దీక్షలు తీసుకుంటారు. స్వామియే శరణం అయ్యప్ప.. అనే శరణు ఘోషను భక్తులు స్తుతిస్తూ నియమ నిష్టలను అనుసరిస్తూ స్వామివారికి పూజలు చేస్తారు. 41 రోజుల కఠోర దీక్ష అనంతరం కేరళలోని 18 కొండలు, 18 మెట్లపై అధిష్టించి కూర్చున్న ధర్మశాస్త్ర అయ్యప్పస్వామిని పాదయాత్ర చేసి దర్శించుకుంటారు భక్తులు. మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీపురం నల్ల పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో విజయ్ గురు స్వామి ఆధ్వర్యంలో పర్యవేక్షణ లో గద స్వామి రాము హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీ సాయి మణికంఠ భక్త మండలి ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు. స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప శరణు వేదారు. ఈ కార్యక్రమంలో మూర్తి గురు స్వామి, అర్కే రాజు పటేల్ గురుస్వామి, సూర్య కిరణ్ స్వామి, మధు స్వామి, చిన్న స్వామి, నాయుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డివిజి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ బ్లాక్ నెంబర్ 47లో నివసించే నాగమల్లేశ్వరి(78) గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మహేష్, రవీందర్, పుట్టం దేవి, తదితరులు ఉన్నారు...

## పజాపాలనకు 3,95,713 దరఖాస్తులు

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభల్లో ఏడవ రోజు 65,298 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని నేటి వరకు జిల్లాలో 3,95,713 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రోజు బుధవారం గ్రామపంచాయితీ స్థాయిలో 58 గ్రామ సభలు మున్సిపాలిటీ స్థాయిలో 19 గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు.

## దరఖాస్తుల డేటా ఎంట్రీని పూర్తి పారదర్శకతతో పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల డేటా ఎంట్రీని పర్యవేక్షకుల పర్యవేక్షణలో పూర్తి పారదర్శకతతో పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమావేశ మందిరం నుండి స్పెషల్ ఆఫీసర్స్, తహశీల్దార్లు, ఎంపిడిఓలతో ప్రజాపాలన గ్రామ సభల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల డేటా ఎంట్రి ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డిశంబరు 28 నుండి జనవరి 6 వరకు గ్రామ సభలలో ఆరు గ్యారంటీలు, ఇతర అంశాలకు సంబంధించి సేకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిoచి, డేటా ఎంట్రి ప్రక్రియ చేపట్టాలన్నారు. వెబ్‌సైట్ లాగిన్స్ కేటాయించడం జరిగిందని మొదటిగా ప్రభుత్వ శాఖల డేటా ఎంట్రి ఆపరేటర్ల ద్వారా చేపట్టాలన్నారు. డేటా ఎంట్రీ ఎలాంటి డివైస్‌లలో చేయకూడదని సమకూర్చిన డెస్క్‌టాప్/ల్యాప్‌టాప్‌ల ద్వారా మాత్రమే కేటాయించిన కేంద్రంలో మాత్రమే డేటా ఎంట్రి చేపట్టాలన్నారు.సంబంధిత పర్యవేక్షణ అధికారులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. వివిధ కేంద్రాల ద్వారా సేకరించిన దరఖాస్తులను జాగ్రత్తగా డేటా ఎంట్రి కేంద్రంకు తరలించాలన్నారు. ఎనిమిది రోజులుగా స్వీకరించిన ప్రతి దరఖాస్తును డేటా ఎంట్రి ప్రక్రియలో తగు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పి సిఇఓ వివి. అప్పారావు, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కెఆర్ఎన్ కు శుభాకాంక్షలు తెలిపిన సిసి గోలి కొమరయ్య

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో వర్ధన్నపేట నూతన ఎమ్మెల్యేగా విజయం సాధించిన కె.ఆర్.నాగరాజు ను శుక్రవారం నల్లబెల్లిలో సెర్ప్ సిసి గోలి కొమురయ్య మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియ జేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగులు గ్రామైక్య సంఘాల ద్వారా వివోఏల సమన్వయ సహకారంతో పేద మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అందిస్తున్న సేవలను ఎమ్మెల్యేకి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ తాటికాయల ఆనందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమ్మగాని ప్రభాకర్ గౌడ్, పోలిసాని దేవేందర్రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిర్రు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, బిర్రు సురేష్, బిర్రు భాస్కర్, జక్కి గోపాల్, సాయి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## టైమ్స్ ఆఫ్ వార్తకు స్పందన...

### రింగ్ బస్తీలో వేస్తున్న రోడ్డును పరిశీలించిన సీపీఐ నాయకులు...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో గత రెండు రోజుల క్రితం పాడైన రోడ్డు ు బాగుచెయలని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించగా అధికారులు స్పందించి రోడ్డును వెయ్యడం ప్రారంభించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు నేడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్, శాఖ కార్యదర్శి సుధాకర్, స్థానికులు కరణ్, పొన్నారెడ్డి పాల్గొన్నారు..

# జెఎన్‌టియూ యూనివర్సిటీలో ఘనంగా 12వ స్నాతకోత్సవం..

**ఇస్రో చైర్మన్ డా. శ్రీధరన్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం..**

**డాక్టరేట్ ప్రదానం చేసిన జెఎన్టియూ హైదరాబాద్**

**నేడు ప్రపంచం భారత దేశం వైపు చూస్తుంది - ఇస్రో చైర్మెన్**

**మనం చదువుకున్న చదువు సమాజానికి, ముందు తరాలకు ఉపయోగపడేలా ప్రయోగాలు చేయాలి**

**జీవితంలో ఎల్లపుడు విజయల కోసం కృషి చేయాలి...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హైదరాబాద్ జెవహర్ లాల్ నెహ్రు టెక్నాలజీకల్ యూనివర్సిటీ లో నిర్వహించిన 12వ స్నాతకోత్సవం లో ఇస్రో చైర్మన్ మరియు సెక్రటరి డిపార్ట్మెంట్ ఆఫ్ స్పెస్ డా. శ్రీధర్ పనికర్ సోమనాథ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వారు డా. శ్రీధరన్ కు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. అనంతరం డా. శ్రీధరన్ మాట్లాడుతూ ప్రపంచం ఇప్పుడు భారత దేశం వైపు చూస్తుందని అన్నారు. డిగ్రీ పొందడం లో మీకు మీ తల్లిదండ్రులు, గురువులు ఎంత కృషి చేశారో మీరు ఎప్పుడు మరువకూడదన్నారు. విద్యార్థులు మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. జీవితంలో అనేక ఫెల్యూర్లు వస్తాయి, కానీ ఫెల్యూర్ నుండి మనం విజయల కోసం కృషి చేయాలె తప్ప, క్రుంగి పోకూడదు అన్నారు. ఇస్రో సంస్థ కూడా 2023లో దాదాపు విజయం వస్తుందనుకున్న సమయం లో నాలుగు ఫెల్యూర్లు వచ్చాయి, అయినా కూడా భారత ప్రభుత్వం మరియు దేశప్రజలు ముఖ్యంగా గ్రామీణ ప్రాతం వారు మా పైన ఎంతో నమ్మకం ఉంచారు, మేము కూడా పొరపాటు ఎక్కడ జరిగిందో ఆలోచన చేసి పలు తప్పులను సరి చేసుకొని చంద్ర యాన్ ను మీ అందరి సపోర్ట్ తో విజయం సాధించిన సందర్భం ప్రజలు ఎప్పుడు మరువరని అన్నారు. ఎప్పుడు కూడా ఇక చాలు అన్న ఆలోచన మనసు లోకి రానివ్వకుండా ఇంకా ఎంతో నేర్చుకోవలసి ఉందన్న ఆలోచనతో ముందుకు పోవాలి, మనం చదువుకున్న చదువు సమాజానికి, ముందు తరాలకు ఉపయోగపడేలా మనం ప్రయోగాలు చేయాలన్నారు. యూనివర్సిటీ లో కూడా కొత్త కొత్త కోర్స్ లు ముఖ్యం గా ఇస్రో తో చర్చ లు జరిపి, ఇస్రో సహాయం తో కొత్త విద్యా విధానం లో మార్పు కోసం యూనివర్సిటీలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులుల్లో ఆలోచన శక్తి పెరిగింది కొత్త ఆవిష్కరణ ల కోసం వారు ముందు కు వస్తున్నారు అన్నారు. విద్యార్థులు ఎల్లపుడు మంచి విజయల కోసం కృషి చేయాలన్నారు. తనకు గౌరవ డాక్టరేట్ ప్రధానము చేసినందుకు యూనివర్సిటీ లో ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డా. కట్టా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ కొత్త కోర్సు ల కు అధిక ప్రాధ్యంత ఇస్తుందని అన్నారు. అమెరికా, బ్రిటన్ లాంటి దేశాల్లో యూనివర్సిటీ అధికారులు పర్యటించి పేరుపొందిన అనేక యూనివర్సిటీ తో ఎం ఓ యూ అగ్రిమెంట్ చేసుకొని విద్యార్థులకు మరింత మెరుగైన విద్య ను అందించే దిశ గా యూనివర్సిటీ ముందుకు పోతుందని పేర్కొన్నారు. డాక్టరేట్ అలాగే డిగ్రీలు పొందిన విద్యార్థిని, విద్యార్థులు మీ మీ రంగల్లో బాగా పురోభివృద్ధి సాధించి రాష్ట్ర ప్రగతి లో, అలాగే దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం చేసుకొని మంచి ఆవిష్కరణ లు చేయాలని పిలుపునిచ్చారు. 12వ స్నాతకోత్సవంలో 54 మందికి బంగారు పతకం, 142 మందికి డాక్టరేట్ తో పాటు అన్ని రంగాల్లో ని విద్యార్థిని, విద్యార్థులకు మొత్తం 88,226 మందికి పట్టాలు ప్రదానం చేసారు. యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డా. కట్టా నర్సింహా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ స్నాతకోత్సవం లో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. మంజూరు హుసేన్, రెక్టర్ డా. గోవర్ధన్, పలు డిపార్ట్మెంట్ ల డైరెక్టర్స్ మరియు యూనివర్సిటీ అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్స్, యూనివర్సిటీ ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్స్ లర్ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సుందర్ రాజన్, తాను రాలేకపోయినందుకు మన్నించండి అని చెప్పు, ఆడియో సందేశం లో యూనివర్సిటీ పని తీరును అభినందిస్తు, ఆయా డిపార్ట్మెంట్ లో డాక్టరేట్ పట్టాలు బంగారు పథకాలు సాధించిన వారికి అభినందనలు తెలియ చేశారు.

## జెఎన్‌టియూలో ఇస్రో చెర్మన్ డాక్టర్ శ్రీధర్ ఫణికర్ సోమనాథ్ చేతుల మీదుగా

# యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్‌కు డాక్టరేట్ ప్రదానం

**యూనివర్సిటీ ప్రొఫెసర్స్ అశోక్‌కు అభినందనలు**

**అశోక్ పట్టు దల విద్యార్థులులకు అంకిత భావం తో ఇచ్చే శిక్షణ అతనికి డాక్టర్ పట్టా తెచ్చి పెట్టింది..**

**సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ దిలీప్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జెఎన్‌టియూ యూనివర్సిటీలో ఘనంగా 12 వ స్నాతకోస్తవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పీహెచ్డీ పట్టాలు అందుకున్నారు. జెఎన్‌టియూ యూనివర్సిటీలో కాలేజీ లో గత కొన్ని సంవత్సరాలు యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీ లో ఫిజికల్ డైరెక్ట ర్‌గా పని చేస్తున్న నల్ల గొండ అశోక్ నేడు ఇస్రో చెర్మన్ డాక్టర్ శ్రీధర్ ఫణికర్ సోమనాథ్ చేతులు మీదుగా ఫిజికల్ డిపార్ట్మెంట్ లో చేసిన పరిశోధనకు అశోక్ కు డాక్టరేట్ ను జెఎన్ టి యూ యూనివర్సిటీ ప్రకటించింది. నల్ల గొండ అశోక్ గ్రామీణ ప్రాంతం వరంగల్ జిల్లా నుండి రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా లోని కేసముద్రం గ్రామం, తన ఆశయం కోసం ఎంతో కృషి చేసి యూనివర్సిటీ లో పని చేస్తూ తన లక్ష్యం కోసం కృషి చేసి యూనివర్సిటీ నుండి పీహెచ్డీ పొందారు. విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారికి మెరుగైన శిక్షణ ఇస్తున్నారు అంతే కాక అశోక్ శిక్షణ లో యూనివర్సిటీ కాలేజీ విద్యార్థులు పలు జాయతీయ స్థాయి పోటీలలోపాల్గొన్నారు. వారి శిక్షణ లో విద్యార్థులు పలు పతకాలు సాధించారు. అశోక్ బీపీఈడి దోమల్ గూడాలో చేశారు అతరువాత ఎంపీఈ డి ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ లో చేశారు. అశోక్ చదుకునే రోజుల్లో భాస్కట్ బాల్ నేషనల్ ప్లేయర్ గా మూడు సార్లు సౌత్ జోన్ నేషనల్ కి, కాకతీయ యూనివర్సిటీ లో సౌత్ జోన్ టీం కి యూనివర్సిటీ కెప్టెన్ గా పనిచేసారు. పీహెచ్డీ పొందిన సందర్బంగా గా ఒక విలేకరి అడిగిన ప్రశ్న కు జవాబుగా డాక్టర్ అశోక్ ఇలా అన్నారు. తన శిక్షణ లో కనీసం ఒక్క స్టూడెంట్ ఐనా నేషనల్ ప్లేయర్ గా తయారు చేయగలిగితే తన పొందిన పీహెచ్డీ కి పూర్తి న్యాయం జరిగినట్టు అన్నారు. తనకు పీహెచ్డీ పట్టా జె ఎన్ టి యూ యూనివర్సిటీ ఎఫెక్ట్ ఆఫ్ వెర్ట్ ట్రయినింగ్ డిజైన్ ఆన్ జనరల్ మోటార్ ఎబిలిటీ ఇంటర్ కాలేజీ ఎట్ బాస్కె బాల్ ప్లేయర్ అన్న అంశం మీద తాను పరిశోధన చేశాను. చాలా సంతోషం గా ఉంది, ఈ సందర్బం గా తన తల్లి తండ్రి లేకపోవడం నాకు తీరని లోటు అన్నారు. పలువురు యూనివర్సిటీ ప్రొఫెసర్స్ అశోక్ కు అభినందనలు తెలియ చేశారు. సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ దిలీప్ మాట్లాడుతూ అశోక్ పట్టు దల, విద్యార్థులు లకు అంకిత భావం తో ఇచ్చే శిక్షణ అతనికి డాక్టర్ పట్టా తెచ్చి పెట్టింది అని అన్నారు. ఈ సందర్బంగా శుభాకాంక్షలు తెలియచేశారు...

# ప్రజా సమస్యల పరిష్కారానికై ఎల్లప్పుడూ కృషి చేస్తా

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



ప్రజా సమస్యల పరిష్కారానికై తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు, శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో డ్రైనేజీ సదుపాయం లేక మురికి నీరు పంట పొలాలలో మారడం వలన పంటలు పండగ రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాదర్బార్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు ఇట్టి సమస్యపై వినతిపత్రం అందజేశారు.డ్రైనేజ్ సమస్య వెంటనే పరిష్కరించాలని అధికారులకు వారు సూచించడంతో అధికారులు డ్రైనేజీ పనులను ప్రారంభించారు. త్వరితగతిన డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి కృషిచేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. వారి వెంట సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్ రెడ్డి, నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, జాజిరెడ్డిగూడం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్, స్థానిక ఎంపిటిసింగా నాగమ్మ శ్రీనివాస్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి,గ్రామ యూత్ అధ్యక్షులు నోముల నరేష్,ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

TIMES OF VARTHA (06-01-24)f_times of varha main (13-2).qxd 1/6/2024 5:49 AM Page 9



## ప్రజా పాలన వెబ్‌సైట్‌లో డేటా నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో అశోక్

**పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ వెంగమాంబ**



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సరైన విధంగా ఆన్లైన్లో ప్రజా పాలన వెబ్‌సైట్‌లో డేటాను నమోదు చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ వెంగమాంబ కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించడం జరిగింది.శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం అనంతరం మండల కార్యాలయంలో నమోదు కార్యక్రమాన్ని ఎంపీడీవో బయ్యారపు అశోక్ తో కలిసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వెంగమాంబ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు దరఖాస్తు దారిని పేరు, వారు ఏ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు, రేషన్,ఆధార్ కార్డుల వివరాలూ దరఖాస్తు పత్రంలో నమోదు చేసిన తదితర సమాచారాన్ని పక్కాగా డేటాను నమోదు చేయాలన్నారు.ఎంపీడీవో అశోక్ మాట్లాడుతూ దరఖాసుదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా ఆపరేటర్లు నమోదు చేయాలని వారికి సూచించడం జరిగింది. జనవరి 12వ తేదీ నాటికి మండలంలో పలు గ్రామాల నుంచి స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుదారుల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసే డేటా తోనే ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతాయి కాబట్టి ఆపరేటర్లు చాలా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు.దరఖాస్తు ఫారం భద్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గూగులోత్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.


# జాతీయ రహదారిపై గుంతలను పూడ్చించిన వర్ధన్నపేట పోలీసులు



**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ నుండి డిసి తండా వరకు గల జాతీయ రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్న గుంతలను వర్ధన్నపేట సిఐ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పెట్రో కార్ సిబ్బంది సహాయంతో రెడీమిక్స్ తో జాతీయ రహదారిపై ఉన్న గుంతలను పూడ్చించారు. గుంతలను పూడ్చి, రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేసిన వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బందికి వాహనదారులు, స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

# సంక్రాంతి బరిలో హనుమాన్







**థియేటర్లు ఇవ్వకుండా తొక్కేస్తున్నారన్న నిర్మాత**

ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'హనుమాన్ '. ఎలాంటి అంచనాలు లేకుండా తెరకెక్కిన ఈ చిత్రం ఒక టీజర్, ట్రైలర్‌తో అందరి దృష్టినీ తమ వైపు తిప్పుకొంది. సంక్రాంతి బరిలో పెద్ద సినిమాలతో పోటీ పడుతోంది. అయితే మూడు పెద్ద సినిమా మధ్య నలిగిపోయే పరిస్థితి ఉంది. ఆశించిన సంఖ్యలో థియేటర్లు దక్కే అవకాశం కనిపించడం లేదు. ఈ నెల 12న విడుదల అవుతున్న 'గుంటూరు కారం' దాదాపు 90 శాతం థియేటర్లను ఆక్యుపై చేసింది. కొన్ని ఏరియాల్లో 'హనుమాన్'కి కనీసం ఒకట్రెండు థియేటర్లు కూడా దొరక్కపోవడం చూస్తుంటే ఈ సినిమాని టార్గెట్ చేశారని నెటిజన్లు భావిస్తున్నారు. వీఎఫ్ఎక్స్ పనులు తదితర కారణాల వల్ల గత ఏడాది రెండుమూడు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కానుంది. కంటెంట్ మీదున్న నమ్మకం బాలీవుడ్‌లో మార్కెట్, అక్కడ దక్కిన థియేటర్లను దృష్టిలో పెట్టుకుని సంక్రాంతి బరి నుంచి వెనకడుగు వేయడం లేదు చిత్ర దర్శకనిర్మాతలు. అయితే ఇప్పటి దాకా తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఉన్న టీమ్ ఇప్పుడిప్పుడే నోరు విప్పుతోంది. తాజాగా నిర్మాత నిరంజన్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో .. తమ సినిమాని కావాలని తొక్కేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 75 సింగిల్ స్క్రీన్లు ఉంటే కనీసం 10 కూడా హనుమాన చిత్రానికి కేటాయించలేదని నిరంజన్ అన్నారు. 'ఉన్న థియేటర్లన్నీ ఒక సినిమా కోసం వార్ వన్ సైడ్ చేయడం అన్యాయమే. 'గుంటూరు కారం' చిత్రాన్ని నైజాంలో దిల్‌రాజు పంపిణీ చేస్తున్నారు. అన్ని థియేటర్లలోనూ తన సినిమానే పడాలన్నది పంపిణీదారుడిగా ఆయన ఆలోచన. మా చిత్రానికి కూడా కొన్ని థియేటర్లు సర్దితే బాగుండేది. రెండు మూడు రోజుల్లో ఈ పరిస్థితి సర్దుబాటు అవుతుందన్న ఆశ ఉంది. అంతగా కాకపోతే సినిమా విడుదలయ్యాక థియేటర్లు వాటంతట అవే పెరుగుతాయన్న నమ్మకం ఉందని అన్నారు. 'హనుమాన్ ' సంక్రాంతికి వచ్చి వెళ్లిపోయే సినిమా కాదని, కనీసం నాలుగైదు వారాలు బాక్సాఫీసు దగ్గర సినిమా ఉంటుందని, అందుకే సంక్రాంతికి పెద్దగా వసూళ్లు రాకపోయినా, ఇబ్బంది లేదని చెబుతున్నారు.

## సంక్రాంతి బరి నుంచి ఈగిల్ ఔట్

**పోటీపడడం ఇష్టం లేక తప్పకున్న నిర్మాతలు**




తెలుగు చిత్ర పరిశ్రమలో సంక్రాంతి సినిమాల విషయంలో తీవ్ర అనిశ్చితి నెలకొని ఉంది. తెలుగు, తమిళం కలిపి దాదాపు 10 సినిమాలు ఈ సంక్రాంతి పండుగ రోజున విడుదలకు సిద్ధమవడంతో నిర్మాతలతో పాటు ప్రేక్షకుల్లో సైతం ఏం జరుగబోతున్నదనే ఆసక్తి ఏర్పడింది. సినిమాలు ఎవరైనా వాయిదా వేసుకుంటారా అని ప్రతి ఒక్కరూ వేయి కళ్లతో ఎదురు చేశారు. ఈ క్రమంలో ముందుగా దిల్ రాజు ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమాను వాయిదా వేసుకోగా తాజాగా ఈ రోజు రవితేజ నటించిన ఈగల్ సినిమాను వాయిదా వేయనున్నట్లు ప్రకటించారు. అయితే కొద్దిరోజుల క్రితం తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు నేతృత్వంలో కొన్ని రోజులగా చిత్ర నిర్మాతలతో మంతనాలు జరుపుతూ వస్తున్నారు. ఇందులో ఎవరో ఒకరు తమ సినిమాను వాయిదా వేసుకోవాలని, లేదంటే అన్ని సినిమాలకి థియేటర్స్ దొరకటం కష్టం అవుతుందని, ఆ తరువాత ఎవరినీ నిందించ వద్దనీ చెప్పగా ఎవరికీ వారు తాము వెనక్కి తగ్గేది లేదని, అందరమూ సంక్రాంతి తేదీకే ఫిక్స్ అయ్యామని ఆ రోజే విడుదల చేస్తామని భీష్మించుకు కూర్చున్న సంగతి తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ పోటీ నుంచి రవితేజ తప్పుకుంటున్నట్టుగా తెలిసింది. దీంతో సంక్రాంతికి విడుదలయ్యే సినిమాల విషయంలో కాస్త క్లారిటీ వచ్చింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశం అనంతరం దిల్ రాజు, దామోదర ప్రసాద్, ప్రసన్నకుమార్ లు మాట్లాడుతూ సంక్రాంతికి రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన నిర్మాతలతో మీటింగ్ పెట్టామని, 2023 సంక్రాంతికి మూడు సినిమాలకే ఇబ్బంది అయిందని, ఇప్పుడు 5 సినిమాలు పోటీలో ఉండడంతో నిర్మాతలందరం చర్చించి ఓ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఒక సినిమా వెనక్కి తగ్గితే ఏదో జరిగినట్టు కాదని అన్నారు. 15 రోజుల క్రితం నిర్మాతలతో మీటింగ్ పెట్టి గ్రౌండ్ రియాలిటీ చెప్పామని, ఈ రోజు మరోసారి రిలీజ్ విషయంలో ఉన్న ఇబ్బందులను తొలగించుకునేందుకు తెలంగాణ తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులందరు కలిసి చర్చించామని ఈగల్ సినిమాను పోస్ట్ పోన్ చేసేందుకు హీరో రవితేజ నిర్మాతలు ఒప్పుకున్నారన్నారు. రవితేజ సపోర్ట్ ను చూసి అభిమానులు గర్వపడాలని అన్నారు. రవితేజ, ఈగల్ సినిమా నిర్మాత పీపుల్స్ మీడియా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఫిబ్రవరి 9న ఈగల్ సినిమా విడుదల ఉంటుందని స్పష్టం చేశారు. ఇక ఇప్పుడు సంక్రాంతికి 'హనుమాన్', గుంటూరు కారం', 'సైంధవ్', 'నా సామి రంగ' నాలుగు సినిమాలు మాత్రమే బరిలో ఉండనున్నాయి.

## లవ్,మౌళిగా వస్తున్న నవదీప్

టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తర్వాత 'లవ్, మౌళి' గా సరికొత్తగా ప్రేక్షకులను పలకరించ బోతున్నారు. విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి సి స్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తో పాటు 'ద యాంథమ్ ఆఫ్ లవ్ మౌళి' సాంగ్ మంచి స్పందనను రాబట్టుకుని సినిమాపై భారీగా అంచనాలను పెంచేశాయి. తాజాగా ఈ చిత్ర ఆడియో జూక్ బాక్స్‌ని మాస్ మహారాజా రవితేజ ట్విట్టర్ ద్వారా విడుదల చేసి చిత్రయూనిట్‌కు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ ఈవెంట్‌లో ఈ చిత్ర పాటలను వినూత్నంగా విడుదల చేశారు. ఈ సినిమాలోని పాటలను ఎవరైతే పాడారో.. వారితోనే ఆ పాటను ఈ ఈవెంట్‌లో పాడించి.. అదే పాటను వారిచేతే విడుదల చేయించారు. అనంతరం పాటలన్నీ కలిపి ఉన్న జూక్‌బాక్స్‌ని స్టార్ హీరో రవితేజ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. రవితేజ నటించిన 'ఈగల్' చిత్రంలో నవదీప్ ఓ కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. 'ఈగల్' ట్రైలర్ చూస్తుంటే.. నవదీప్ పాత్రకు ఈ చిత్రంలో చాలా ప్రాముఖ్యత ఉందనేది అర్థమవుతోంది. 'లవ్ ,మౌళి' సినిమాలోని పాటలను ఇలా వినూత్నంగా విడుదల చేయడం.. అలాగే మాస్ రాజా రవితేజ జూక్ బాక్స్ విడుదల చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని హీరో నవదీప్ అన్నారు. సరికొత్త చిత్రంతో రాబోతున్నానని నవదీప్ తెలిపారు. ఇంకా ఈ చిత్రానికి పనిచేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు ఈ పాటల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
06-01-2024


# ఇరాన్‌లో టెర్రరిస్టు దాడి ..
# 100 మంది మృతి



ఇరాన్ లోని దక్షిణ మధ్య నగరమైన కెర్మన్ లో బుధవారంనాడు టెర్రరిస్టు దాడి జరిగింది. ఇరాన్ జనరల్ కాస్సెమ్ సొలైమనీ నాలుగవ వర్ధంతి సందర్భంగా ఏర్పాటైన సంస్మరణ సభలో రెండు శక్తివంతమైన బాంబులను పేల్చారు. ఈ బాంబు దాడిలో కనీసం 100మంది మరణించారు. 200మంది గాయపడ్డారు. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్సు మాజీ కమాండర్ సమాధికి సమీపంలో ఈ బాంబులను రిమోట్ తో పేల్చటం జరిగింది. గాయపడిన వారిని వేగంగా ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ వివిధ ఆసుపత్రులకు తరలించాయని కెర్మన్ రెడ్ క్రెస్సెంట్ హుమనిటేరియన్ గ్రూపు అధినేత రెజా ఫల్లా ఇరానియన్ టెలివిజన్ కి చెప్పడని అల్ జజీరా పేర్కొంది. ఇరాన్ ప్రజలకు అత్యంత పీతిపాత్రుడైన సొలైమనీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశంతో 2020 జనవరి 3వ తేదీనాడు ఇరాన్ రాజధాని బాగ్దాద్ లో ఒక అమెరికా డ్రోన్ దాడితో హత్య చేయటం జరిగింది.

ఇరాకీ రాజధాని బాగ్దాద్‌లో అమెరికా సైనిక దళాలపైన దాడిచేయటానికి ప్రణాళిక రచిస్తున్నాడన్న గూఢచార నివేదిక ఆధారంగా తాను సొలైమనీని హతమార్చ టానికి ఆదేశించానని ట్రంప్ ఆ తరువాత ప్రకటించాడు. లెబనాన్ లో ఒక ప్రముఖ హమస్ నాయకుడైన సలే అల్-అరౌరిని ఒక డ్రోన్ దాడిలో హత్యకు గురైన తరువాత రోజు కెర్మన్ లో ఈ బాంబు దాడి జరిగింది. ఈ దాడి ఇజ్రాయిలీ జియొనిస్టు ఆక్రమణదారులతో తలపడటానికి మరింత స్ఫూర్తిని ప్రజ్వలింప జేస్తుందని ఇరాన్ ప్రకటించింది.

15నిముషాల తేడాతో రెండు పేలుళ్ళు సంభవించాయి. మొదటి పేలుడు సొలైమని సమాధి గల కెర్మన్ లోని గొల్జార్ శ్మశాన వాటికకు 700మీటర్ల దూరంలో పేలిందని, రెండవ పేలుడు ఒక కిలోమీటర్ దూరంలో పేలిందని గార్డియన్ పత్రిక రాసింది. ఈ శ్మశాన వాటికకు 'అమరుల తోట' అని కూడా పేరుంది. ఇక్కడ దాదాపు 1000మంది అమరులను ఖననం చేశారు. అమెరికా, పశ్చిమ దేశాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న 'ప్రతిఘటన అక్షం' మద్దతుదారులకు ఈ శ్మశాన వాటిక యాత్రాస్థలంగా మారింది. ఈ దాడిలో సొలైమని సమాధి దెబ్బతినలేదని విడియో పుటేజీలో స్పష్టంగా తెలుస్తోంది. ఈ హేయమైన టెర్రరిస్టు దాడి వెనుక ఇజ్రాయిలీ గూఢచార సంస్థ మొస్సాద్ ఉన్నట్టు ఇరాన్ అనుమానిస్తోంది.

## రామజన్మబూమి ట్రస్ట్ ఉదాత్త నిర్ణయం

### బాబ్రీ మసీదు లాయర్‌కు ఆహ్వాన పత్రిక

అయోధ్య,జనవరి5

ఈనెల 22వ తేదీన అయోధ్యలోని రామమందిరంలో రామ్ లల్లా ప్రతిష్టాపన కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగనున్న సందర్భంగా ..ట్రస్ట ఓ ఉదాత్త నిర్ణయం తీసుకుంది. బాబ్రీకి మద్దతుగా వాదించిన ముస్లిం లాయర్‌కు ఆహ్వాన పత్రిక పంపించింది. ఇది హిందువులకు సంబంధించిన వేడుక కాబట్టి, ఆ వర్గం వారికే ఆహ్వానాలు అందుతాయన్న భావన దాదాపు అందరిలోనూ ఉంది. కానీ.. అది అవాస్తవమని రామాలయ ట్రస్టు నిరూపించింది. హిందూ, ముస్లిం అనే తేడాలేమీ ఉండవని.. అందరూ సమానమేనని చాటి చెప్పింది. ముస్లిం అయిన ఇక్బాల్ అన్సారీని ఆహ్వానించడమే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. రామజన్మభూమి, బాబ్రీ మసీదు భూ వివాదం కేసులో ఇక్బాల్ అన్సారి ఒక మాజీ న్యాయవాది.

ఆయన బాబ్రీ మసీదుకు కీలక మద్దతుదారుగా ఉన్నారు. అంతకుముందు ఆయన తండ్రి హాషీమ్ అన్సారీ (95) ఈ కేసులో న్యాయవాదిగా ఉన్నారు. ఆయన 2016లో మృతి చెందిన తర్వాత ఇక్బాల్ ఈ కేసుని కోర్టులో ముందుకు తీసుకెళ్లారు. రామ మందిర నిర్మాణానికి వ్యతిరేకంగా గొంతెత్తలేదు కానీ.. బాబ్రీ మసీదు విషయంలో న్యాయం జరగాలని ఇక్బాల్ వాదించారు. ఆయనకు ఇప్పుడు రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం అందడం ఆసక్తిగా మారింది. మరో విశేష ఘట్టం ఏమిటంటే.. డిసెంబర్ 30న ప్రధాని నరేంద్ర మోదీ అయోధ్యలో పర్యటించినప్పుడు, ఆయన్ను పూలవర్షంతో ఘనంగా స్వాగతించిన వ్యక్తుల్లో ఇక్బాల్ అన్సారీ కూడా ఉన్నారు. ప్రధాని మోదీ తమ ప్రాంతానికి వచ్చారని, ఆయన అతిథి అని, అలాగే ఈ దేశానికి ప్రధానమంత్రి అని ఇక్బాల్ పేర్కొన్నారు. దర్శనం కోసం ప్రధాని మోదీ అయోధ్యకు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. రామ మందిర ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ప్రధాని మాత్రమే నిర్వహించాలని ఆయన సూచించారు.

## సత్రాల కూల్చివేత తగదు: చింతామోహన్

తిరుపతి,జనవరి5:

గోవిందరాజు స్వామి సత్రాలు కూల్చివేయాలని టీటీడీ పాలకమండలి నిర్ణయించడం తగదని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. శుక్రవారం గోవిందరాజు స్వామి సత్రాల కూల్చివేతను చింతామోహన్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రూ.600 కోట్లు వెచ్చించి అతిథి గృహాల నిర్మాణం చేయాలనే ప్రతిపాదన వెనక కోట్ల రూపాయల అవినీతి జరుగుతోందని ఆరోపించారు. వైసీపీలోని కీలక వ్యక్తికి రూ.50 కోట్లు ముట్టినట్టు తనకు సమాచారం ఉందన్నారు. కొన్ని కోర్టులు కూడా అవినీతిమయం అయిన నేపథ్యంలో గోవిందరాజస్వామి సత్రాల కూల్చివేత వెనుక ఉన్న అవినీతిని తిరుపతిలో వీధి వీధికి తీసుకుపోతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని చింతామోహన్ స్పష్టం చేశారు.

## సీట్ల షేరింగ్‌లో విభేదాలు లేవు

### ఉమ్మడి ఆలోచనతో ముందుకు వెళుతున్నాం

### శివసేన ఎంపి సంజయ్ రౌత్ వెల్లడి

ముంబై,జనవరి5

ఇండియా కూటమిలో సీట్ల కేటాయింపులో విభేదాలు ఏమీ లేవని శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం తెలిపింది. మహారాష్ట్రలో అయితే సవ్యంగానే సాగుతుందని చెబుతుంది. మిగతా చోట్ల కూడా త్వరలో స్పష్టత రానుందని వివరించింది. కూటమిలో సీట్ల కేటాయింపుపై కొద్దిరోజుల క్రితం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హై లెవల్ కమిటీని నియమించారు. కమిటీలోని సీనియర్ నేతలతో మాట్లాడానని, కొద్దిరోజుల్లో కమిటీతో సమావేశం అవుతాం. దీంతో ప్రాథమిక చర్చలు ముగుస్తాయిని శివసేన నేత సంజయ్ రౌత్ అన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ , ఎన్సీపీ, శివసేన, వీబీఏ పార్టీలతో చర్చలు కొలిక్కి వచ్చాయి. ఇక్కడ చర్చలు సానుకూలంగా జరిగాయని.. నాలుగు పార్టీల్లో ఎక్కడ విభేదాలు రాలేవు.

మొదట మాత్రం సీట్ల పంపకంపై స్పష్ట త లేదని అంగీకరించారు. అందుకే లుకలుకల విషయం బయటకు పొక్కి ఉంటుందని సంజయ్ రౌత్ అన్నారు. మహారాష్ట్రలో శివసేన యూబీటీ 23 చోట్ల, ఎన్సీపీ 11 సీట్లు, కాంగ్రెస్ పార్టీ 22 స్థానాల్లో బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం నాడు ఢిల్లీలో అలయన్స్ కమిటీ, మేనిఫెస్టో కమిటీతో సమావేశం అయ్యారు. సీట్ల కేటాయింపు గురించి అలయన్స్ కమిటీ కన్వీనర్ ముకుల్ వాస్నిక్ వివరించారు. మేనిఫెస్టో రూప కల్పన జరుగుతుందని.. సీట్ల కేటాయింపు ప్రక్రియ తుది దశకు చేరిందని పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టులో భారతీ సిమెంట్స్‌కు ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ,జనవరి5

సుప్రీంకోర్టులో భారతీ సిమెంట్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జగన్ అక్రమాస్తుల కేసులో భారతీ సిమెంట్స్ ఎఫ్‌డీలపై తెలంగాణ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తప్పు బట్టింది. భారతీ సిమెంట్స్‌కు చెందిన రూ.150 కోట్లు విడుదల చేయాలని గతంలో ఈడీని హైకోర్టు ఆదేశించింది. బ్యాంకు గ్యారంటీలు తీసుకుని ఎఫ్‌డీలు విడుదల చేయాలని సూచించింది. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై గతంలో ఈడీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ అభయ్ ఒఖా నేతృత్వంలోని ధర్మాసనం ఈడీ వాదనలతో ఏకీభవించింది. గతంలో ఇచ్చిన తీర్పును మరోసారి పరిశీలించాలని హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది. కాగా, బ్యాంకు గ్యారంటీలు తీసుకున్నాకే ఎఫ్‌డీలు జప్తు చేశారని భారతీ సిమెంట్స్ న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఎఫ్‌డీలపై వచ్చిన వడ్డీనైనా విడుదల చేయాలని భారతీ సిమెంట్స్ మరో పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. పిటిషన్లపై విచారణ ముగిసినట్లు ప్రకటించింది. అభ్యంతరాలు ఉంటే హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసింది.

## మల్లన్న కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

చేర్యాల,జనవరి5

కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయవర్గాలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పర్యటించి కల్యాణ వేదిక, గ్యాలరీలు, పోలీస్ బందోబస్తు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం క్యూలైన్లు పరిశీలించి ఆలయ ఈవో బాలాజీకి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా కొమురవెల్లి మల్లన్న కల్యాణ మహోత్సం నిర్వహించేందుకు తాము పూర్తి స్థాయిలో సహకరిస్తామన్నారు. అన్నివర్గాల భక్తులు స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొని అనంతరం మల్లన్న స్వామిని దర్శించుకునే విధంగా ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కల్యాణోత్సవానికి వచ్చిన ప్రతి భక్తుడికి తాగు నీటి వసతి కల్పించాలని, బస్ సర్వీస్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సిలువేరు సిద్దప్ప, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గీస భిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, ఉపసర్పంచ్ కొండా శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు సార్ల కిష్టయ్య, మెరుగు శ్రీనివాస్‌గౌడ్, తలారి కిషన్, పడిగన్నగారి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ ఫైల్ తొక్కిపెట్టడం కుదరదు

### హైకోర్టులో ఎమ్మెల్సీ అభ్యర్థుల పిటిషన్

హైదరాబాద్,జనవరి5

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవులకు నామినేట్ చేస్తూ.. గవర్నర్‌కు రెకమెండ్ చేయగా దానిని గవర్నర్ తమిళసై పక్కన పెట్టారు. ఇందులో దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ.. ఆ అభ్యర్ధనను గవర్నర్‌కు పంపారని, కానీ గవర్నర్ దానిని నిలుపు చేశారని, కేబినేట్ నిర్ణయాన్ని ఆపడానికి వీలులేదని వీరు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్ పై హైకోర్టు విచారణ జరిపింది. క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపడానికి వీలు లేదని శ్రవణ్, సత్యనారాయణ తరుపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఆర్టికల్ 361 ప్రకారం ఈ పిటిషన్‌కు అర్హత లేదని గవర్నర్ తరుపు కౌన్సిల్ వాదించింది. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు పిటీషన్ మెంటేనబిలిటీ పై విచారణ జరుపుతామని తెలిపింది. తదుపరి విచారణ జనవరి 24 కు వాయిదా వేసింది. కాగా, గత బీఆర్ఎస్ సర్కార్ నామినేటెడ్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయన పేర్లను సూచించింది. ఇందుకు అప్పటి క్యాబినెట్ కూడా ఆమోద ముద్రవేసింది.చివరగా గవర్నర్ దగ్గరకు ఫైల్ వెళ్లగా గవర్నర్ హోల్డ్ లో పెట్టింది. గత నెలలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో శ్రవణ్, సత్యనారాయణ ఎమ్మెల్సీ పదవుల విషయం అయోమయంలో పడింది. దీంతో వారు కోర్టును ఆశ్రయించారు. అయితే గవర్నర్ ఆమోదిస్తేనే వారికి చట్టబద్దత వస్తుంది.

## తెలంగాణ కొత్త హైకోర్టుకు 100 ఎకరాలు

(మొదటి పేజీ తరువాయి)..

హైకోర్టు భవనాల నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం రాజేంద్రనగర్ లో 100 ఎకరాల భూమి కేటాయిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాజేంద్రనగర్ మండలంలోని ప్రేమావతిపేట, బుద్వేల్ గ్రామాలలోని అగ్రికల్చర్ యూనివర్శిటీ, హార్టికల్చర్ యూనివర్శిటీలకు చెందిన ఈ భూమిని ప్రభుత్వం హైకోర్టు భవనాల నిర్మాణం కోసం కేటాయించింది.

## పారదర్శకతకే పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)..

0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆ భాగంలో మినహా స్కైవే నిర్మాణం పూర్తి కావస్తున్నందున ఆ భూమిని వెంటనే బదిలీ చేయాలని కోరారు. అందుకు రక్షణ శాఖ మంత్రి సుముఖత వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్-రామగుండంను కలిపే రాజీవ్ రహదారిలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగు రోడ్డు జంక్షన్ వరకు ఆరు లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపుల నిర్మాణానికి మొత్తంగా 11.30 కిలోమీటర్ల కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని దానిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి విజప్తిచేశారు. నాగ్‌పూర్ హైవే (ఎన్‌హెచ్-44)పై కండ్లకోయ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ మొత్తంగా 18.30 కిలోమీటర్ల మేర ప్రతిపాదించామని, అందులో 12.68 కిలోమీటర్ల మేర ఆరు లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి, నాలుగు ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలకు, భవిష్యత్తులో డబుల్ డెక్కర్ (మెట్రో కోసం) కారిడార్, ఇతర నిర్మాణాలకు మొత్తంగా 56 ఎకరాల రక్షణ శాఖ భూములు బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజప్తి చేశారు. ముఖ్యమంత్రి విజప్తులకు రక్షణ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ఓఎస్డీ అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

## అతివేగానికి ఆరుగురు బలి

(మొదటి పేజీ తరువాయి)..



వాహనదారుని పరిస్థితి విషమంగా ఉండడంతో వారినందరిని మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికి త్స అందిస్తున్నారు. కాగా ఈ ప్రమాద ధాటికి మృతదేహాలు చెల్లాచెదురై జాతీయ రహదారి రక్తసిక్తంగా మారింది. మృతు ల్లో చిన్నారులు కూడా ఉండడంతో పలువురిని కంట తడి పెట్టించింది. సంఘటనను తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి బాధితులకు ప్రభుత్వం నుంచి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. బాధితులకు మెరుగైన చికి త్స అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### డిసిఎం వాహనానికి నిప్పు

ఈ ప్రమాదంలో ఆరుగురు చనిపోవడంతో ఆగ్రహం చెందిన స్థానికులు జాతీయ రహదారిపై బైఠాయించారు. డిసిఎం వాహనానికి నిప్పు పెట్టి నిరసన వ్యక్తం తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదానికి కారణమైన డిసిఎం డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### సంత రోజు రద్దీ

ఇక్కడ ప్రతి శుక్రవారం ఇక్కడ వారం సంత జరుగుతుంది. ఈ సంత జాతీయ రహదారి పక్కన రోడ్డుపైనే ఉంటుంది. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అనేక మంది ఈ సంతకు హాజరై సాయంత్రం తిరిగి తమ తమ ఊర్లకు వెళ్తుంటారు. జాతీయ రహదారి కూడా బాలానగర్ మధ్యలో ఉండడంతో వాహనాలు వేగంగా వెళ్తుంటాయి. అయితే కనీసం సంత రోజు కూడా రోడ్డు మధ్యలో ట్రాఫిక్ పోలీసు ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆటో డ్రైవర్లు కూడా చాలా నిర్లక్షంగా యూటర్న్ తీసుకుంటారని చెబుతున్నారు. అతివేంగా వెళ్తున్న వాహనాలకు తోడు, ఆటో డ్రైవర్ల నిర్లక్ష డ్రైవింగ్ ఫలితమే ఆరుగురు ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోవడం కారమని భావిస్తున్నారు.

## మన వాళ్లే ఓడించారు!

(మొదటి పేజీ తరువాయి)..

మన వాళ్లే పనిచేశారని ఓడిన నా యకుడు వ్యాఖ్యానించడం కలకలం రేపింది. తాండూరు అసెంబ్లీస్థానం నుంచి ఓడిపోయిన పైలట్ రోహిత్‌రెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిపై సభా వేదికగానే విమర్శలు చేసినట్టు తెలుస్తోంది.

### ఓడిన నేతను వేదికపై ఎలా కూర్చోబెడతారు?

సమావేశంలో పైలట్ రోహిత్‌రెడ్డిని వేదికపై కూర్చోబెట్టడాన్ని పట్నం మహేందర్‌రెడ్డి వర్గీయులు తప్పు పట్టడంతో వివాదం రేగింది. ఓడిపోయిన నాయకున్ని స్టేజీ మీద ఎలా కూర్చోబెడతారని, రోహిత్‌రెడ్డిని కిందికి దించాలని మహేందర్‌రెడ్డి వర్గం పట్టుపట్టింది. అదే సమయంలో మహేందర్ రెడ్డి మాట్లాడేందుకు మైక్ తీసుకోగా, ఆయన వల్లనే ఓడిపోయామని పైలట్ రోహిత్‌రెడ్డి వర్గీయులు ఆందోళనకు దిగారని సమాచారం. ఈ సమయంలోనే మహేందర్‌రెడ్డి కారణంగానే తాను ఓడినట్లు రోహి త్‌రెడ్డి వ్యాఖ్యానించినట్లు తెలిసింది. దీంతో మహేందర్ రెడ్డి సైతం రోహిత్‌పై విమర్శలు చేసినట్లు చెబుతున్నారు. ఓ సమయంలో సమావేశ మందిరంలో గందరగోళం నెలకొంది. ఇరువర్గాల కార్యకర్తలు అరుచుకుంటూ కుర్చీలు విసిరేసే వరకు వెళ్లినట్లు సమాచారం. దీంతో వేదికపై ఉన్న మాజీ మంత్రి టి. హరీశ్‌రావు జోక్యం చేసుకొని పైలట్ రోహిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ సమావేశంలో గొడవ పడితే తప్పుడు సంకేతాలు వెళతాయని ఇద్దరినీ సముదాయించి వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు.

### రోహిత్‌రెడ్డితో చిన్నపాటి వాగ్వాదం: పట్నం మహేందర్ రెడ్డి

చేవెళ్ల లోక్‌సభ స్థానానికి రంజిత్‌రెడ్డి మళ్లీ పోటీ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సమావేశం అనంతరం ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. రంజిత్‌రెడ్డి గెలుపు కోసం కలిసి కట్టుగా పని చేయాలని నిర్ణయించామని, మరోసారి గెలిపిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో చోటు చేసుకున్న కొన్ని పరిణామాలపై కొందరిలో ఆవేదన ఉందని, ఇప్పుడన్నీ సమసిపోయాయన్నారు. ఇల్లు అన్నప్పుడు ఏవో చిన్న చిన్న సమస్యలు సహజమని, అందులో భాగంగానే రోహిత్‌రెడ్డితో చిన్నపాటి వాగ్వాదం జరిగినట్లు చెప్పారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని చేవెళ్ల ఎంపీ జి. రంజిత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ సన్నాహక సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆరే తన బలం, చేవెళ్ల పార్లమెంట్ ప్రజలే తన బలగమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ఎజెండాతోనే ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066